PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 104 | 25 శనివారం జూలై 2026గా | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari



## ఇప్పుడు మౌనం వహిస్తే.. మరెప్పుడూ ప్రశ్నించలేం

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేవరకు వెనక్కి తగ్గం
- విద్యార్థుల భవిష్యత్ కోసమే తమ ఆందోళన
- కాక్రోచ్ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వెల్లడి

న్యూఢిల్లీ,జూలై24ప్రజా సీమ;

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకూ తమ ఆందోళనలు కొనసాగుతాయని కాక్రోచ్ జనతా పార్టీ స్పష్టం చేసింది.

...మిగతా 2 లో...



# పిల్లలే మన భవిష్యత్ ఆస్తి

- పిల్లలు పుడితే భారం కాకుండా చేశాం
- ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం అమలు
- విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత టీచర్లది
- రంపచోడవరంలో తల్లిదండ్రుల,ఉపాధ్యాయుల భేటీలో సిఎం చంద్రబాబు

రంపచోడవరం,జూలై24ప్రజా సీమ;

పిల్లలు ఆనందంగా చదువుకోవడానికి ఏర్పాట్లు చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రంపచోడవరంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల కొరత లేదన్నారు. విద్యా వ్యవస్థకు ఉపాధ్యాయులే వెన్నెముక అని అన్నారు. తల్లిదండ్రులతో కలిసి విద్యార్థులను ప్రయోజకులుగా చేయడం టీచర్ల బాధ్యతన్నారు. పిల్లలందరికీ పౌష్టికాహారం ఇస్తున్నామని తెలిపారు. పీ4 కార్యక్రమంలో పేదవారిని ఆదుకునేలా కృషి చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో పిల్లలే ఆస్తి అని సీఎం తెలిపారు. పిల్లలు పుడితే భారం కాదని.. ఆదాయంగా మార్చేశామని ముఖ్యమంత్రి చెప్పారు. ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం డబ్బులు ఇస్తున్నామన్నారు. 67 లక్షల మంది పిల్లలకు రూ.10,120 కోట్లు జమ చేస్తున్నామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లోనే 5 లక్షల మందికి రూ.664 కోట్లు జమ చేస్తున్నామన్నారు. గిరిజనులకు ఐఐటీలో ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. ఆగస్టు నుంచి సంజీవని కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. ప్రతి ఇంటికీ సోలార్ ఉచితంగా ఇస్తామని తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించి జీవన ప్రమాణాలు పెంచుతామని వెల్లడించారు.

...మిగతా 2 లో...

## పార్వతీపురం మన్యం జిల్లాకు కుంకీ ఏనుగులు

- మంగళగిరి వద్ద స్వాగతించిన డిప్యూటీ సిఎం పవన్

చిత్తూరు,జూలై24ప్రజా సీమ;



పలమనేరు ముసలిమడుగు ఎలిఫెంట్ క్యాంపు నుంచి జయంత్, అభిమన్యు అనే రెండు కుంకీ ఏనుగులను పార్వతీపురం మన్యం జిల్లాకు అటవీశాఖ అధికారులు తరలిస్తున్నారు. సీతానగరం మండలం గుచ్చిమి వద్ద ఏర్పాటు చేసిన కుంకీ ఏనుగుల క్యాంపుకు తరలించనున్నారు. మన్యం జిల్లాకు వెళ్లే మార్గంలో మంగళ గిరిలోని డిప్యూటీ సీఎం కార్యాలయం వద్దకు రెండు కుంకీ ఏనుగులు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. కుంకీ ఏనుగులకు స్వాగతం పలికి, ఆహారం అందించారు. అనంతరం మన్యం జిల్లా గుచ్చిమి క్యాంపునకు ఏనుగులు పయనమయ్యాయి.గురువారం సాయంత్రమే పార్వతీపురం జిల్లాకు తరలించేందుకు ముసలిమడుగు క్యాంపు నుంచి రెండు కుంకీ ఏనుగులను అటవీ శాఖ అధికారులు లారీల్లో ఎక్కించారు. డిప్యూటీ సీఎం ఆదేశాలతో ఏనుగుల తరలింపును చేపట్టారు. పార్వతీపురం మన్యం జిల్లాలో కొనసాగుతున్న ఏనుగుల దాడులను నియంత్రించేందుకు గుచ్చిమి వద్ద ప్రత్యేక ఎలిఫెంట్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ ఎలిఫెంట్ క్యాంపు ఆగస్టు 12న ఏనుగుల దినోత్సవం సందర్భంగా అధికారికంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం కానుంది. కుంకీ ఏనుగులు జయంత్, అభిమన్యులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామని అటవీ శాఖ అధికారి చలపతిరావు తెలిపారు. పలమనేరు ప్రాంతంలో ఏనుగుల గుంపును కంట్రోల్ చేసే నేర్పు వీటికి ఉందన్నారు. పలు సందర్భాల్లో వీటి పని తీరుతో పంటలను కాపాడాయని చెప్పుకొచ్చారు. గతంలోనే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. కర్ణాటక ప్రభుత్వంతో ఈ కుంకీ ఏనుగులపై ఒప్పందం చేసుకున్నారని అన్నారు. 16 నెలల అభిమన్యుని ఏపీకి కర్ణాటక ప్రభుత్వం కానుకగా ఇచ్చిందన్నారు. ఇప్పుడు జయంత్, అభిమన్యుల ద్వారా మన్యం ప్రాంతంలో కూడా ఏనుగుల గుంపును నిలువరిస్తామని తెలిపారు. ఆ ప్రాంతంలో ప్రజలకు, పొలాలకు రక్షణగా కుంకీ ఏనుగులు నిలుస్తాయని చలపతిరావు వెల్లడించారు.



## సిజెపి ఆందోళనలపై ఎలాంటి పిటిషన్లు లేవు

- వాటిని విచారించకుండా తిరస్కరించారని ఎలా రాస్తారు
- మీడియా తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన చీఫ్ జస్టిస్

న్యూఢిల్లీ,జూలై24ప్రజా సీమ;

'చలో పార్లమెంట్' నిరసనల సందర్భంగా పోలీసుల తీరుపై అత్యవసర పిటిషన్ దాఖలు కాగా.. విచారణకు సుప్రీంకోర్టు తిరస్కరించిందన్న వార్తలను సీజేఐ జస్టిస్ సూర్య కాంత్ కొట్టిపారేశారు. అవన్నీ తప్పుడు కథనాలని పేర్కొన్నారు.

...మిగతా 2 లో...

## పార్వతీపురం మన్యం జిల్లాకు కుంకీ ఏనుగులు

### మంగళగిరి వద్ద స్వాగతించిన డిప్యూటీ సిఎం పవన్

ప్రజా సీమ;

పలమనేరు ముసలిమడుగు ఎలిఫెంట్ క్యాంపు నుంచి జయంత్, అభిమన్యు అనే రెండు కుంకీ ఏనుగులను పార్వతీపురం మన్యం జిల్లాకు అటవీశాఖ అధికారులు తరలిస్తున్నారు. సీతానగరం మండలం గుచ్చిమి వద్ద ఏర్పాటు చేసిన కుంకీ ఏనుగుల క్యాంపుకు తరలించనున్నారు. మన్యం జిల్లాకు వెళ్లే మార్గంలో మంగళగిరిలోని డిప్యూటీ సీఎం కార్యాలయం వద్దకు రెండు కుంకీ ఏనుగులు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. కుంకీ ఏనుగులకు స్వాగతం పలికి, ఆహారం అందించారు. అనంతరం మన్యం జిల్లా గుచ్చిమి క్యాంపునకు ఏనుగులు పయనమయ్యాయి.గురువారం సాయంత్రమే పార్వతీఎలను నియంత్రించేందుకు గుచ్చిమి వద్ద ప్రత్యేక ఎలిఫెంట్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ ఎలిఫెంట్ క్యాంపు ఆగస్టు 12న ఏనుగుల దినోత్సవం సందర్భంగా అధికారికంగమన్యుని ఏపీకి కర్ణాటక ప్రభుత్వం కానుకగా ఇచ్చిందన్నారు. ఇప్పుడు జయంత్, అభిమన్యుల ద్వారా మన్యం ప్రాంతంలో కూడా ఏనుగుల గుంపును నిలువరిస్తామని తెలిపారు. ఆ ప్రాంతంలో ప్రజలకు, పొలాలకు రక్షణగా కుంకీ ఏనుగులు నిలుస్తాయని చలపతిరావు వెల్లడించారు.







## పదవుల కోసం జనసేన ఏర్పాటు చేయలేదు

- రాష్ట్ర అభివృద్ధి కోసమే పవన్ పార్టీ ఏర్పాటు
- ఎపిని విభజించి నిధులు ఇవ్వకుండా అన్యాయం చేశారు
- పార్టీలో గ్రూపులు లేవు..ఉన్నదంతతా పవన్ కళ్యాణ్ గ్రూపు మాత్రమే
- స్వార్థ రాజకీయాలకు జనసేన దూరం...అలాంటివి ప్రోత్సహించదు
- కార్యకర్తలే మన పత్రికలు, ఛానళ్లు కూడా
- విజయవాడ జనసేన పార్టీ నేతల సమీక్షా సమావేశంలో నాదెండ్ల మనోహర్

విజయవాడ,జూలై24ప్రజా సీమ;

జనసేన పార్టీ బలోపేతం కోసం ఎంతోమంది పని చేస్తున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సాధారణ ఎన్నికల్లో రాష్ట్ర హితం కోసం కూటమి ధర్మానికి కట్టుబడి అందరూ కలిసి పని చేశారని చెప్పారు. జనసేన.. ఏనాడు స్వార్థ రాజకీయాలను ప్రోత్సహించలేదని.. ఆ ఆలోచన కూడా చేయలేదని మంత్రి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలల్లుగా ఉండటం వల్లే ఈ ప్రస్థానం కొనసాగిస్తున్నామన్నారు. శుక్రవారం విజయవాడలోని తూర్పు, సెంట్రల్, పశ్చిమ నియోజకవర్గాల జనసేన నేతలు, కార్యకర్తలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రాన్ని విభజించి ఏపీకి అవసరమైన నిధులు ఇవ్వకుండా అన్యాయం చేశారని విమర్శించారు. పవన్ కల్యాణ్ పదవుల కోసం జనసేన ఏర్పాటు చేయలేదని..

## విద్యార్థుల నిరసనలపై ప్రభుత్వ తీరు గర్హనీయం...

- మోడీ ప్రభుత్వంపై మండిపడ్డ కాంగ్రెస్ ఎంపి సోనియా
- వైఫల్యాలను ఏకరవు పెడుతూ ప్రకటన విడుదల

న్యూఢిల్లీ,జూలై24ప్రజా సీమ;

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. విద్యా వ్యవస్థలో చోటుచేసుకుంటున్న పరిణామాలు, విద్యార్థుల నిరసనలపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టారు. ముఖ్యంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకపోవడాన్ని ప్రశ్నించారు. ఈ మేరకు సోనియాగాంధీ ఓ ప్రకటన విడుదల చేశారు. విద్యా వ్యవస్థలో తీవ్రమైన వైఫల్యాలు వెలుగులోకి వచ్చినప్పటికీ సదరు కేంద్ర మంత్రి బాధ్యత వహించకుండా పదవిలో ఇంకా కొనసాగుతున్నారని సోనియా గాంధీ ధ్వజమెత్తారు.



...మిగతా 2 లో...

## ఇలాంటి వాళ్లు రాజకీయాల్లో ఉండకూడదు: సీఎం చంద్రబాబు

తల్లి, చెల్లిని గౌరవించని వారు రాజకీయాలకు అనర్హులన్న సీఎం డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్యను ప్రస్తావిస్తూ గత పాలనపై విమర్శలు పిల్లలకు చదువును మించిన గొప్ప ఆస్తి మరొకటి లేదని స్వరా పవన్ కళ్యాణ్‌తో కలిసి కూటమిగా పనిచేస్తుంటే, కొందరు మాత్రం కేవలం బురదజల్లే రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మెగా డీఎస్సీ ద్వారా వేలాది మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పిస్తే, దానిపైనా విమర్శలు చేస్తూ నియామకమైన టీచర్ల మనోభావాలను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారిని కట్టడి చేయాల్సిన అవసరం ఉందని, అధికారులు గానీ, నేతలు గానీ ఎవరైనా తప్పు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## జంతర్ మంతర్ ఆందోళనకు దూరంగా ఉండాలి

- విద్యార్థులకు ఢిల్లీ యూనివర్సిటీ అడ్వయిజరీ జారీ
- యూనివర్సిటీల తీరుపై మండిపడ్డ రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ,జూలై24ప్రజా సీమ;

జంతర్‌మంతర్ వద్ద జరుగుతున్న సీజేపీ నిరసనలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఢిల్లీ విశ్వవిద్యాలయం జారీ చేసిన అడ్వైజరీపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో స్పందించారు. ప్రజాస్వామ్య హక్కులను వినియోగిస్తున్న విద్యార్థులను బెదిరించడం అంగీకారయోగ్యం కాదని మండిపడ్డారు. విద్యార్థుల హక్కులను హరించే ప్రయత్నం చేస్తున్న వారే భవిష్యత్తులో జవాబుదారీగా నిలవాల్సి వస్తుందని రాహుల్ హెచ్చరించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజాస్వామ్య హక్కులను వినియోగిస్తున్న విద్యార్థులను బెదిరించే హక్కు మీకెవరిచ్చారంటూ ప్రశ్నించారు.



...మిగతా 2 లో...

# జంతర్ మంతర్ ఆందోళనకు దూరంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి

సమయం వచ్చినప్పుడు దీనికి మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఢిల్లీ వర్సిటీని ఎంపీ రాహుల్ గాంధీ హెచ్చరించారు. కాగా, నీట్-యూజీ ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలతో జంతర్‌మంతర్ వద్ద కొనసాగుతున్న నిరసనల దృష్ట్యా ఢిల్లీ విశ్వవిద్యాలయం విద్యార్థులు, అధ్యాపకులకు భద్రతా సూచనలు జారీ చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం జంతర్‌మంతర్‌లో నిరసనలు కఠిన నియంత్రణలో ఉంటాయని పేర్కొంది. చట్టవిరుద్ధంగా నిర్వహించే సభలు, ఆందోళనల్లో పాల్గొంటే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి రావచ్చని హెచ్చరించింది. అలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల వ్యక్తిగత భద్రతకు ముప్పు ఏర్పడటంతో పాటు విద్యాభ్యాసం, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని తెలిపింది. అందువల్ల విద్యార్థులు జంతర్‌మంతర్ వద్ద జరిగే ఆందోళనలకు దూరంగా ఉండి, తమ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. సోషల్ మీడియాలో తప్పుడు, తప్పుదోవ పట్టించే సమాచారం విస్తృతంగా ప్రచారం అవుతోందని డీయూ పేర్కొంది. ఎలాంటి సమాచారాన్నైనా విశ్వసించి, ఇతరులతో పంచుకునే ముందు నిజానిజాలు నిర్ధారించుకోవాలని విద్యార్థులకు సూచించింది. ఈ క్రమంలో నీట్ లీక్‌పై సీజేపీ ఆధ్వర్యంలో జరుగుతోన్న ఆందోళనలకు దూరంగా ఉండాలని పలు యూనివర్సిటీలు విద్యార్థులను హెచ్చరించడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో జరుగుతోన్న తప్పులను ప్రశ్నించడానికి.. విద్యార్థులు తమ ప్రజాస్వామ్య హక్కులను వినియోగించు కుంటున్నారన్నారు. వారిని ఆందోళనల్లో పాల్గొన వద్దని హెచ్చరించడానికి మీకెంత ధైర్యం అంటూ మండిపడ్డారు. సమయం వచ్చినప్పుడు ఇలాంటి చర్యలకు ఆయా విశ్వవిద్యాలయాలు జవాబుదారీగా ఉండాల్సి ఉంటుందన్నారు. జంతర్‌మంతర్ వద్ద జరిగే ఆందోళనలపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని.. అందువల్ల ఎవరూ ఆ ప్రాంతానికి వెళ్లొద్దని ఢిల్లీ యూనివర్సిటీ, జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రూర్కీ, ఐఐటీ మద్రాస్ సహా పలు విద్యాసంస్థలు తమ విద్యార్థులకు సూచించాయి. సోషల్ మీడియాలో కూడా నిరసనలకు సంబంధించి ఎలాంటి పోస్టులు చేయొద్దని కోరాయి. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ఈ హెచ్చరిక జారీ చేసినట్లు తెలిపాయి. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ స్పందించారు. విశ్వవిద్యాలయాలు ఇచ్చిన సర్క్యులర్‌పై పలువురు ప్రముఖులు సైతం విమర్శలు గుప్పిస్తున్నారు. 'దిల్లీ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిగా.. పార్లమెంట్ సభ్యుడిగా డీయూ విడుదల చేసిన ఈ ప్రకటనను ఖండిస్తున్నాను. జంతర్ మంతర్ వద్ద ప్రదర్శనలు చట్టవిరుద్ధమని ఎవరు ప్రకటించారు. ఇలాంటి విషయాల్లో తప్పుడు ప్రచారాలు చేయడం సిగ్గుచేటని ఎంపీ దీపేందర్ హుడా తెలిపారు. విద్యార్థుల గొంతులను అణచివేస్తే వారి భద్రత మరింత ప్రమాదంలో పడుతుంది. మనకు నిజంగా వారి భవిష్యత్తుపై ఆందోళన ఉంటే.. మౌనంగా ఉండకుండా విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులకు మద్దతు ఇవ్వాలని నటి, చిత్రనిర్మాత పూజాభట్ అన్నారు.

# కాక్రోచ్ ఆందోళనలకు బీఆర్ఎస్ సంఘీభావం...

మొదటిపేజీ తరువాయి



యువతపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని పేర్కొన్నారు. ఈ మేరకు విద్యార్థులకు సంఘీభావం తెలుపుతూ హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద కేటీఆర్ నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఢిల్లీలో విద్యార్థులు, యువత పోరాటానికి బీఆర్ఎస్ తరఫున కేటీఆర్ సంఘీభావం ప్రకటించారు. 25 రోజులుగా ఢిల్లీలో పార్టీలకు అతీతంగా యువత పోరాడుతోందన్నారు. యువతపై జరుగుతున్న దాడులను దారుణమని తీవ్రంగా ఖండించారు. ఎవరితో పెట్టుకోకూడదో వారితోనే ప్రధాని మోదీ పెట్టుకున్నారని.. ఈ జనరేషన్ చావుకు, ఐటీ, ఈడీ సోదాలకు భయపడేది కాదన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ.. మేక్ ఇన్ ఇండియా అడిగితే లీక్ ఇన్ ఇండియా ఇచ్చారంటూ సెటైర్లు వేశారు. న్యాయం చేయాలని విద్యార్థులు అడుగుతున్నారని, వారికి అండగా నిలబడతామని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీపై కొట్లాడితే చోటాభాయ్‌కు ఎందుకు కోపం వస్తుందో అర్థం కావడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ చురకలు అంటించారు. మోదీ అంటే రేవంత్‌కు ఎందుకంత భయమంటూ ప్రశ్నించారు. పాత కేసులు తోడుతారని సీఎం భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీలో మోదీ ఇంటి ముందు రాహుల్ గాంధీ ధర్నా చేస్తే రేవంత్ ఎక్కడ ఉన్నారని కేటీఆర్ ప్రశ్నించారు. నీట్ పేపర్ లీక్‌పై ఆయన ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నలు సంధించారు. విద్యార్థులను కొడుతుంటే సీఎం ఎందుకు మౌనంగా ఉన్నారన్నారు. పేపర్ లీక్‌కు తనకు సంబంధం ఏంటని, యూత్ కాంగ్రెస్ వాళ్లకు బుద్ధి ఉందా? అంటూ మండిపడ్డారు. వాళ్లు దేశంలో ఏం జరిగినా.. కేసీఆర్, కేటీఆర్‌దే తప్పు అంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా కేసీఆరే గుర్తు వస్తున్నారని కేటీఆర్ చురకలు అంటించారు. నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

# సిజెపి ఆందోళనలపై ఎలాంటి పిటిషన్లు లేవు

మొదటిపేజీ తరువాయి

కాక్రోచ్ జనతాపార్టీ (సీజేపీ) ఆందోళనలపై అసలు పిటిషనే దాఖలు కాలేదని అన్నారు. గత రెండు రోజులుగా మీడియా బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తోందని ఘాటుగా వ్యాఖ్యానించారు. అత్యవసర పిటిషన్‌ను సీజేఐ విచారణకు స్వీకరించలేదని తప్పుడు వార్తలు ప్రసారం చేస్తోందన్నారు. శుక్రవారం కోర్టు విచారణ ప్రారంభమైన తర్వాత న్యాయవాదులు తమ కేసులను అత్యవసరంగా స్వీకరించాలని విజ్ఞప్తి చేసిన సందర్భంగా సీజేఐ ఈ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఉదయం 10 గంటల వరకు సీజేపీ ఆందోళనలకు సంబంధించి ఒక్క పిటిషన్ కూడా దాఖలు కాలేదు. ఈ అంశంపై విచారణ చేపట్టాలని ఎవరో ఒక లాయర్ మాత్రం విజ్ఞప్తి చేశారు. ఓ అభ్యర్థనను పిటిషన్‌గా ఎలా స్వీకరిస్తాం అని సీజేఐ అన్నారు. జులై 20న సీజేపీ చేపట్టిన చలో పార్లమెంట్ ఉద్రిక్తంగా మారిన నేపథ్యంలో అత్యవసరంగా విచారణ చేపట్టాలని న్యాయవాది నరేంద్ర మిశ్రా బుధవారం సుప్రీం కోర్టును అభ్యర్థించారు. పోలీసు దాడులకు సంబంధించి తన వద్ద వీడియో ఆధారాలు కూడా ఉన్నాయని చెప్పారు. ఆందోళనకారుల్లో ఎక్కువ మంది విద్యార్థులే ఉన్నారని, వారి కోసమైనా అత్యవసరంగా విచారణ చేపట్టాలని కోరారు. అయితే, సుప్రీం కోర్టు అందుకు తిరస్కరించినట్లు వార్తలు వచ్చాయి. కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని, అలాగే పిటిషనర్ కూడా సమయం వృథా చేసుకోవద్దని సీజేఐ హితవు పలికినట్లు రాసుకొచ్చాయి. నిరసనకారులపై పోలీసు చర్యకు సంబంధించిన వీడియోల గురించి పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రస్తావించగా..' మాకు వీడియోలు చూసే సమయం లేదు' అని సీజేఐ అన్నట్లు కూడా కథనాలు వెలువడ్డాయి. మరోవైపు, కోర్టు విచారణలకు సంబంధించిన ఆడియో, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడంపై సుప్రీం కోర్టు నిషేధం విధించింది. ఒక వేళ పోస్టు చేయాలనుకుంటే సుప్రీం కోర్టు లేదా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్స్ నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలని ఆదేశించింది. కోర్టు కార్యకలాపాలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడం వల్ల దుర్వినియోగమవు తున్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాది వికాస్ సింగ్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కూడా అంగీకరించారు. నియంత్రణ ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై పూర్తి వివరణ ఇవ్వాలని కేంద్రానికి సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ముందస్తు చర్యల్లో భాగంగా నిషేధం విధిస్తున్నట్లు వెల్లడించింది.

# పదవుల కోసం జనసేన ఏర్పాటు చేయలేదు

మొదటిపేజీ తరువాయి




యువతను, మహిళలను చైతన్యపరిచేలా జనసేన పార్టీ తొలి అడుగులు వేసిందన్నారు. విజయవాడ నగరం ఉద్యమాల గడ్డ అని.. రాజకీయ చైతన్యానికి మరోపేరని మంత్రి అన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయవాడ నాయకులకు గుర్తింపు ఉండేదన్నారు. మూడు రాజధానులని వైసీపీ అధినేత జగన్ రెడ్డి ప్రకటిస్తే.. జనసేన ఉద్యమం చేసిందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టిన పార్టీ జనసేన అని తెలిపారు. గత స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానికి చాలా మంది భయపడ్డారని.. జనసేనలో వీర మహిళలు, జన సైనికులు ధైర్యంగా నిలబడ్డారన్నారు. విజయవాడ కార్పొరేషన్‌లో 34 స్థానాల్లో నిలబడ్డారని.. క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొని నిలబడిన తీరు ఆదర్శమని కొనియాడారు. పార్టీలో ఉన్న కార్యకర్తల మాట నాయకులు వినాలని.. ప్రతి నియోజకవర్గంలో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎవరూ నోరు జారవద్దని, అనవసర రాద్ధాంతాలు చేయవద్దని సూచించారు. జనసేనలో మరో గ్రూపు లేదని... ఎవరైనా పవన్ కల్యాణ్ గ్రూపే అని చెప్పుకొచ్చారు. 'కూటమిలో మనం ఉన్నాం.. కలిసికట్టుగా పనిచేయాలి. అభిప్రాయబేధాలు ఉంటే కూర్చుని, చర్చించి పరిష్కరించుకోండి. జనసేన సభ్యత్వం నమోదులో కీలకంగా చాలా మంది పని చేశారు. జనవాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నాం. అన్ని నియోజకవర్గాల్లో జనవాణిని నిర్వహించాలి. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాన్ని బలంగా తిప్పి కొట్టాలి. మనకు పత్రికలు, ఛానళ్లు లేవు.. కార్యకర్తలే మన మీడియా. పవన్ ఆలోచనలు ప్రజల్లోకి తీసుకువెళ్లండి' అంటూ పిలుపునిచ్చారు. నేడు పంచాయతీ రాజ్ శాఖను దేశంలోనే రెండో స్థానంలో పవన్ కల్యాణ్ నిలబెట్టారని మంత్రి తెలిపారు. విజయవాడలోని 64 డివిజన్లలో జనసేన బలోపేతం కావాలన్నారు. కేవలం బీఫాం తెచ్చుకుని నిలబడితే గెలుపు రాదని.. కూటమిలో ఉన్నాం కాబట్టి అందరినీ కలుపుకుని వెళ్లాలని సూచించారు. ఎక్కడ జనసేన సీట్లు తీసుకోవాలి, ఎక్కడ పోటీ చేయాలనేది అధినేత పవన్ కల్యాణ్ అంతిమంగా నిర్ణయిస్తారన్నారు. అన్ని ప్రాంతాల్లో త్వరలోనే జనసేనాని కమిటీలను ప్రకటిస్తారన్నారు. గతంలో జనసేనకు వచ్చిన ఓట్లు, సీట్లను పరిశీలించి.. కొత్త ప్రణాళికతో ముందుకు సాగాలని నేతలకు మంత్రి నాదెండ్ల మనోహర్ నిర్దేశిరచారు. జనసేన పార్టీ కోసం గ్రామస్థాయి నుంచి కార్యకర్తలు సొంతంగా పనిచేశారని మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర బాగు కోసం కూటమి విజయం సాధించాలని అందరం కలిసి పని చేశామని చెప్పారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల కోసం అంతా సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మిత్రపక్ష పార్టీల నేతలను కలుపుకుని ముందుకు సాగాలని నేతలకు సూచించారు. పార్టీ కోసం పని చేసే వారిని జనసేన అధినేత పవన్ కల్యాణ్ గుర్తించి ప్రోత్సహిస్తారని మంత్రి తెలిపారు. జనసేన పార్టీని ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లేలా పని చేయాలని అన్నారు. జనసేన పార్టీ బలం పెంచుకోవడం ద్వారా ఎక్కువ స్థానాల్లో పోటీ చేసే అవకాశం ఉంటుందని చెప్పారు. నేడు జనసేనలో ఎంతోమంది సామాన్య కార్యకర్తగా పని చేసి వివిధ హోదాలు సంపాదించారన్నారు. రాష్ట్రంలో వైసీపీ వంటి పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేలా అందరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. విజయవాడ కార్పొరేషన్‌లో కూటమి పార్టీ విజయకేతనం ఎగురవేయాలని కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, ఎమ్మెల్యే బొలిశెట్టి , సామినేని ఉదయభాను, అమ్మిశెట్టి వాసు, రావి సౌజన్యతో పాటు విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ జనసేన నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# పిల్లలే మన భవిష్యత్ ఆస్తి

మొదటిపేజీ తరువాయి

పది లక్షల కోట్లు అప్పులు ఉన్నా.. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. విద్య పైనే ఎక్కువ దృష్టి సారించినట్లు తెలిపారు. పీటీఎం ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అనుసంధానం చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. భవిష్యత్తులో పిల్లలే ఆస్తి. పిల్లలు పుడితే భారం కాదు.. ఆదాయంగా మార్చేశాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గిరిజన ప్రాంతాల్లోనే 5లక్షల మందికి రూ.664 కోట్లు వారి ఖాతాల్లో వేశామని చెప్పారు. ఆర్థిక అసమానతలు తగ్గించాలని ధ్యేయంగా పెట్టుకున్నాం. సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తూనే అభివృద్ధిని నడిపిస్తున్నాం. పీ4 కార్యక్రమంతో పేదవారిని ఆదుకునేలా కృషి చేస్తున్నాం. అప్పులు కాదు.. ఆదాయాన్ని పెంచాలి. పిల్లలు సమాజానికి ఉపయోగపడాలి. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో ఉంది. విద్యా వ్యవస్థకు వెన్నెముక ఉపాధ్యాయులు. సమాజంలో టీచర్లకు మంచి గుర్తింపు ఉంది. శనివారం నో బ్యాగ్ డే అమలు చేస్తున్నాం. పిల్లలు ఆనందంగా ఉంటే బాగా చదువుతారు. అందుకే వారికి పౌష్టికాహారం అందిస్తున్నాం. ఆగస్టు నుంచి సంజీవని ప్రాజెక్టు రాబోతోందని సీఎం తెలిపారు. కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌తో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యావ్యవస్థలో సమూల మార్పులకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆ దిశగా ఇప్పటికే బలమైన అడుగులు వేస్తున్నామని చెప్పారు. తల్లికి వందనం ఆర్థికసాయం మాత్రమే కాదని.. తల్లిని, గురువును గౌరవించడమే దీని అసలు లక్ష్యమని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 43 వేల పాఠశాలల్లో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి చర్చించేందుకు ఏర్పాటు చేసిన వేదిక ఈ మెగా పీటీఎం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తీసుకొస్తానని సీఎం చంద్రబాబుకు హామీ ఇచ్చానని.. అది తన ఒక్కడి వల్లే సాధ్యం కాదన్నారు. దీనికోసం తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు అనుసంధానం కావాలని చెప్పారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మంత్రి నారా లోకేష్ బాటలు

## - ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చరిత్ర తిరగరాయాలి

## - టిడిపి బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ పిలుపు

కురబలకోట (ప్రజా సీమ) :

తంబళ్లపల్లి నియోజవర్గం,కురబలకోట మండలం,కస్తూరిబా జూనియర్ కాలేజీలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 4.0 కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని వివరించాను. చదువుకునే ప్రతి విద్యార్థికి అండగా నిలవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లికి వందనం పథకం ద్వారా రెండో ఏడాది కూడా అర్హులైన ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ.13,000 చొప్పున ఆర్థిక సాయం జమ చేయడం జరిగిందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఏ విద్యార్థి చదువుకు అడ్డంకి కాకూడదన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నాను. అదేవిధంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన విద్య, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాల గురించి తల్లిదండ్రులకు వివరించాను. పిల్లల చదువుపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారి ప్రతిభను వెలికితీసి ఉన్నత లక్ష్యాల వైపు నడిపించాలని కోరారు. ప్రతి విద్యార్థి భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో వారి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నాను. కార్పొరేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలు, కళాశాలో చదువుతున్న విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి చరిత్ర సృష్టించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్, పిడి వెంకటరత్నం, ఎంపీడీవో గంగయ్య, స్కూల్ చైర్మన్ రెడ్డెప్ప, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# తాళ్లపాక అభివృద్ధి కి మరింత చేయూత అందించాలి

## టిటిడి జై ఈ ఓ నీ కోరిన చమర్తి

రాజంపేట,ప్రజా సీమ;

తాళ్లపాక అభివృద్ధికి, పరిసర ప్రాంతాల సుందరీకరణకు మరింతగా చేయుత అందించాలని టీటీడీ జేఈవో శరత్ ను రాజంపేట టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు కోరారు. శుక్రవారం తాళ్లపాక కు విచ్చేసిన టీటీడీ జేఈఓ ను చమర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలియుగ దైవం వెంకటేశ్వర కృప దయ చూపు ఉన్న గొప్ప ప్రాంతం తాళ్లపాక అని, అటువంటి తాళ్లపాక రాజంపేట నియోజకవర్గంలో ఉండడం తమ అదృష్టమని, రాజంపేట నియోజకవర్గం లో ఉండడం అంటే ఆ శ్రీనివాసుని సన్నిధిలో ఉన్నట్లేనని, ఇప్పటికే టిటిడి ఆధ్వర్యంలో తాళ్లపాక అభివృద్ధికి కృషి చేస్తున్నారని, అలాగే భవిష్యత్తులో కూడా మరింతగా చేయుచున్న అందిస్తే తాళ్లపాకను సుందరీకరిస్తూ, పరిసర ప్రాంతాల సుందరీకరణతో పాటు రహదారుల అభివృద్ధి, వసతి సౌకర్యాలు, తాళ్లపాక చెరువు సుందరికరణ తో ఆధ్యాత్మిక చింతన ఉట్టిపడేలా పలు కార్యక్రమాలు చేసేందుకు సహకారం అందించాలని ఆయన కోరారు. ఇందుకు టీటీడీ తరుపున తాళ్లపాక అభివృద్ధి మరింత చేయూత అందిస్తామని జె ఈ ఓ తెలియజేశారు.



# విద్యార్థులపై లాఠీచార్జి అమానుషం

## నీట్ పేపర్ లీక్‌కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

## ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థల బందుకు ఎంపిజె, జెహెచ్ఐ, ఐవైఎం, ఎస్ఐఒ సంపూర్ణ మద్దతు

**ప్రొద్దుటూరు జూలై 24 ప్రజా సీమ:**

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీక్, విద్యా వ్యవస్థలో జరిగిన అవకతవకలు మరియు విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని ఎంపిజె, జెఐహెచ్, ఐవైఎం, ఎస్ఐఓ సంస్థలు తీవ్రంగా ఖండించాయి. ఈ సంఘటనను నిరసిస్తూ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విద్యాసంస్థల బందుకు పలు సంస్థలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు శివాలయం సెంటర్‌లో నిరసన కార్యక్రమం లో నాయకులు మాట్లాడుతూ, దేశంలో పోటీ పరీక్షలపై విద్యార్థులు, తల్లిదండ్రులు నమ్మకం కోల్పోయే పరిస్థితులు ఏర్పడటం అత్యంత ఆందోళనకరమన్నారు. నీట్ పేపర్ లీక్ వంటి ఘటనలు లక్షలాది మంది విద్యార్థుల కష్టాన్ని, భవిష్యత్తును ప్రశ్నార్థకం చేశాయని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము. అలాగే ఈ వ్యవహారంపై పారదర్శకమైన, నిష్పాక్షిక దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, దేశంలోని అన్ని పోటీ పరీక్షలను పూర్తి పారదర్శకతతో నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతున్నాము విద్యార్థుల నిరసనల్లో ఈ డిమాండ్ దేశవ్యాప్తంగా వినిపిస్తోంది.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు. విద్యార్థుల గొంతును లాఠీలతో అణచివేయడం కాకుండా, వారి ఆందోళనలను ప్రభుత్వం ఆలకించి న్యాయం చేయాలి. విద్యార్థులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలని, లాఠీచార్జి ఘటనపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కూడా మేము డిమాండ్ చేశారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, వారి హక్కులు, గౌరవం, భవిష్యత్తును కాపాడటం ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, పట్టణ అధ్యక్షుడు హుసేన్ బాష, కార్యదర్శి మమ్మద్ రఫీ, జమాత్ ఇస్లామి హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎస్ మోహిద్దిన్,పట్టణ అధ్యక్షులు షఫీవుల్లా, కార్యదర్శి రహమతుల్లా, ఐవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేపారి షఫీ, పట్టణ అధ్యక్షులు జబివుల్లా, ఎస్ఐఓ రాష్ట్ర కార్యదర్శి ఆదిల్ ఉమ్రి,పట్టణ అధ్యక్షుడు రోషన్ జమీర్, కార్యదర్శి ఇజాజ్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యారంగానికి ఉప ముఖ్యమంత్రి చేస్తున్న కృషి మరువలేనిది

## -మాజీ ఎమ్మెల్యే పెండెందొర బాబు

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

గొల్లప్రోలుజిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే పెండిన దొరబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషి మరవలేనిదని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బాధ్యతగా చదివించి ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం ఎమ్మెల్యేగా గెలవడం నియోజకవర్గ ప్రజల అదృష్టం అన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలలో పిఠాపురం నియోజకవర్గాన్ని 600 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గొల్లప్రోలు పట్టణం మండలాల్లో ప్రత్యేక నిధులు మంజూరు చేయడం ద్వారా మారుమూల గ్రామాల్లో కూడా సిమెంట్ రోడ్లు నిర్మించడం జరిగిందన్నారు.అభివృద్ధి, సంక్షేమంతో పాటు విద్యార్థుల భవిష్యత్తు కోసం పవన్ కళ్యాణ్ చేస్తున్న కృషి ఎన్నటికీ మరుగులేందన్నారు. పిఠాపురానికి పవన్ కళ్యాణ్ శాశ్వత ఎమ్మెల్యేగా చేయవలసిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు భాస్కా చిట్టిబాబు,బలిరెడ్డి గంగబాబు, మామిడాల సూరిబాబు,మొగలి రాజా,వినుకొండ అమ్మాజీ, మండల విద్యాశాఖ అధికారులు వెన్న శ్రీనివాస్, శివకృష్ణ ఉపాధ్యాయ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# దృష్టి లోపంతో బాధపడేవారికి ఉచితంగా శస్త్రచికిత్సలు

## - నిరుపేదలకు విధాతగా మారిన భాస్కరాచారి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

దృష్టి మందగించి ఇబ్బంది పడుతున్న పేదకుటుంబాలలో కంటి వెలుగులు నింపుతున్న వ్యక్తిగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా కంటి చికిత్స చేయించుకోలేని పేదలకు తన సొంత నిధులతో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేయించడంతోపాటు,అవసరమైన ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.ఏబీసీ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆయన చేపడుతున్న ఈ సేవలు ఎంతోమంది నిరుపేదలకు వరంగా మారాయి. కంటిచూపు మందగించిన వారికి మదనపల్లె లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లు చేయించడం వలన మళ్లీ చూపును ప్రసాదిస్తూ,వారి జీవితాల్లో కొత్త ఆశలు నింపుతున్నారు.సేవే పరమావధిగా భావిస్తూ సమాజంలోని బలహీన వర్గాల సంక్షేమానికి అంకితభావంతో కృషి చేస్తున్న డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ప్రజలు అభిమానాన్ని చూరగొంటున్నారు.ఇందులో భాగంగా మదనపల్లె పట్టణం రామాలయం వీధికి చెందిన జి పాపయ్య అనే వ్యక్తికి సొంత నిధులతో ఉచిత కంటి ఆపరేషన్ చేయించారు.అలాగే వారికి అవసరమైన మందులను అందజేసి భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా పాపయ్య,స్పందిస్తూ తనకు కొత్త జీవితాన్ని ప్రసాదించిన అప్పినపల్లి భాస్కరాచారికి కృతజ్ఞతలు తెలిపారు.తాము మరికొంత కాలం స్వశక్తితో జీవనం సాగించేందుకు కంటి వెలుగు కొత్త అవకాశాన్ని ప్రసాదించిందని హర్షం వ్యక్తం చేశారు.




# విద్యాభివృద్ధికి అండగా నిలిచిన దాత సానే శ్రీనివాసులు

## కడప టిడిపి కోఆర్డినేటర్ వాసు ఘన సన్మానం

**కడప, జూలై 24 (ప్రజా సీమ):**

విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే ఉన్నత సంకల్పంతో కడప నగరంలోని జయనగర్ కాలనీ జెడ్పీ బాలికల పాఠశాలలో సుమారు రూ.80 వేల స్వంత నిధులతో ఆధునిక స్టేజ్ (షెల్టర్) నిర్మించి విద్యాసంస్థ అభివృద్ధికి విశేష సేవలందించిన ప్రముఖ దాత సానే శ్రీనివాసులును శుక్రవారం ఘనంగా సన్మానించారు. స్థానిక పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ కో-ఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి శాలువా కప్పి, పూలమాల వేసి, జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, స్థానిక ప్రముఖులు చప్పట్ల మధ్య ఆయన సేవలను కొనియాడారు. సమాజం కోసం నిస్వార్థంగా సేవలందించే దాతలు ఎంతో అరుదని, సానే శ్రీనివాసులు చేసిన ఈ సేవ విద్యార్థులకు చిరస్థాయిగా ఉపయోగపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, విద్యా రంగ అభివృద్ధికి దాతలు ముందుకు రావడం సమాజానికి శుభపరిణామమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో సానే శ్రీనివాసులు నిర్మించిన ఈ స్టేజ్ పాఠశాలలో జరిగే విద్యా, సాంస్కృతిక, జాతీయ పండుగల కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సమాజ సేవ పట్ల ఆయనకున్న అంకితభావం, విద్యార్థుల పట్ల చూపుతున్న ఆదరణ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు. విద్య కోసం చేస్తున్న



ఆయన సేవలు మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని కోరుతూ సభలో పాల్గొన్నవారు హర్షధ్వానాల మధ్య ఆయనను అభినందించారు.

# ఈశ్వరమ్మ కాలనీ మస్జిద్-ఎ- ఉమర్ నందు ప్రత్యేక ప్రార్థనలు

## - పాల్గొన్న వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అల్లాహ్ దయతో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి,భూమి సుభిక్షంగా మారి,పాడిపంటలు పండాలని మదనపల్లె వైయస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ అల్లాహ్ ను ప్రార్థించారు.శుక్రవారం మదనపల్లె టౌన్ ఈశ్వరమ్మ కాలనీ మాలిక్ ఫంక్షన్ హాల్ సమీపంలోని మస్జిద్-ఎ- ఉమర్ ప్రత్యేక ప్రార్థనలలో మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక ముస్లింలు,వైసీపీ నాయకులు సాదర స్వాగతం పలికారు.అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు .పేరుపేరునా పలకరించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు.అనంతరం మసీదులో సాముహిక ప్రార్థనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ తీవ్ర వర్షభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కరువు ఏర్పడి నీటి ఇబ్బందులు తలెత్తిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,అల్లాహ్ కృపతో వర్షాలు సంవృద్ధిగా పడాలని ప్రార్థనలు చేయడం జరిగిందని తెలిపారు.వర్షాల కోసం ప్రతిఒక్కరూ ప్రార్థనలు చేయాలని కోరారు.నిస్సార్ అహమ్మద్ తోపాటు ముతవల్లె జి.అబ్దుల్లా,గుండ్లూరు సాదిక్, సోహైల్ న్యాయవాది,ఎండి షౌకత్ అలీ,టెలిఫోన్ జమీల్,రచ్చబండ సలీమ్,జాఫర్ హుస్సేన్ ,టమోటా ఇస్మాయిల్, ఖాదర్ హుస్సేన్, సాదిక్, హనీఫ్,



హరీస్,ముబారక్, ఇస్మాయిల్, యూనస్,సయ్యద్,సాదిక్,అబ్దుల్లా,జబి,ఫక్రు, నాసిర్,ఇలియాజ్,రియాజ్,సమద్,జైబు,సత్తార్,డ్రై ఫ్రూట్స్ తాజ్,హబీబ్,యాసీన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సానుకూల మార్పుకు తల్లిదండ్రులే కీలకం






## - గుండ్ర సుబ్బారావు

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

గొల్లప్రోలు,విద్యార్థుల సమగ్రాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసంలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని టీడీపీ గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు అన్నారు. గొల్లప్రోలు ఇబీసీ కాలనీలోని బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన తల్లిదండ్రుల అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.
పిల్లల భావాలను అర్థం చేసుకుని, కుటుంబ పరిస్థితులను వారికి సానుకూలంగా వివరించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని చెప్పారు. పిల్లల చదువుపై ఆసక్తిని గుర్తించి ప్రోత్సహించడంతో పాటు ప్రతిరోజూ కొంత సమయం వారితో గడపాలని తల్లిదండ్రులకు సూచించారు.ప్రస్తుతం సామాజిక మాధ్యమాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో పిల్లల ప్రవర్తన, స్నేహితుల పరిచయాలు, రోజువారీ కార్యకలాపాలపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆటలు, క్రీడలు, సమూహ చర్చల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత పెంపొందేలా పాఠశాలలు కృషి చేస్తున్నాయని తెలిపారు.పిల్లలు పాఠశాలకు వెళ్లే సమయం నుంచి తిరిగి ఇంటికి చేరుకునే వరకు వారి కదలికలపై తల్లిదండ్రులు దృష్టి ఉంచాలని సూచించారు. తల్లిదండ్రులు పాల్గొన్న ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సానుకూల మార్పు తీసుకురావడంలో కుటుంబాల భాగస్వామ్యం మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# విద్యార్థుల అభివృద్ధి కోసం మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్

## తాసిల్దార్ దస్తగిరి

**రాజంపేట (ప్రజా సీమ):**

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పిల్లల చదువులు మరియు పాఠశాల అభివృద్ధి గురించి చర్చించుకోవడానికి మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ (మెగా పీటీఎం) ఎంతో ఉపయోగపడుతుందని తాసిల్దార్ దస్తగిరి అన్నారు.రాజంపేట మండలం కొత్త బోయిన పల్లి పీ.ఎం. శ్రీ. ఎస్.జె .ఎస్.ఎం. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ కార్యక్రమం కువిద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయురాలు భారతి విద్యార్థుల ప్రగతి, హాజరు, మరియు పాఠశాల మెరుగుదలపై చర్చ నిర్వహించారు.విద్యార్థుల చదువు మరియు ప్రతిభ,బడిలో పిల్లల నడవడిక, అలవాట్లు,పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రుల సహకారం పై ప్రసంగించారు.విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్,చిత్ర లేఖనం, బ్యాంకింగ్,ఫైనాన్స్,ఒకేషన్, ఆటో మోటివ్స్, పాల్ లాబ్స్ క్రీడా సామాగ్రిని తల్లి తండ్రులు తిలకించి అభినందించారు. చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.ఈ కార్యక్రమానికి వ్యాఖ్యక్తగా రాజయ్య వ్యవహరించారు.ఇంకా ఈ కార్యక్రమంలో అతిధులుగా గొట్టి ముక్కల పెంచల రావు,మేడా జానకిరాం, బోడగల చలమయ్య,పోట్టా చిన్న శంకరయ్య, శారద,ఉపాధ్యాయులు మోలక ఓబులేసు, శేషగిరి, పారా శ్రీరాము లు,శివ ప్రసాద్ గౌడ్, ఎస్.ప్రభాకర్ రావు, విజయ భాస్కర్, అనిల్, మజ్జారి చెన్న కేశవులు, సువర్ణ సుందరి, అమరావతి,మధు వాణి, ప్రణవి,దార్ల శ్రీనివాసులు ఆచారి, మేడా సాయినాథ్, ప్రశాంత్,సి.ఆర్.పి. బాలాజీ తదితరులు పాల్గొన్నారు.





# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు









**- తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గారు.**

**తల్లికి వందనం విద్యార్థులకు ఓ వరం - చమర్తి**

**రాజంపేట పట్టణం - నియోజకవర్గ పార్టీ కార్యాలయం - రాజంపేట.**

**రాజంపేట (ప్రజా సీమ):**

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత స్థాయి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నాడు స్థానిక జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల నందు పీటీఎమ్ 4.0 కార్యక్రమానికి విద్యాశాఖ అధికారుల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ నాయకులు యల్లటూరు శ్రీనివాసరాజుతో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి,మెరుగైన విద్యను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. విద్యార్థులు లక్ష్యంతో చదివి భవిష్యత్తులో రాణించాలని చమర్తి కోరారు. అదేవిధంగా విద్యార్థులు బాగా చదువుకోవడానికి ప్రభుత్వం అన్ని రకాల వసతులను కల్పిస్తుందని, పాఠ్యపుస్తకాలు/దుస్తులు తోపాటు డొక్కా సీతమ్మ మధ్యాహ్నం రుచికరమైన భోజనాన్ని కూడా అందిస్తున్నామని తెలియజేశారు. తల్లికి వందనం పథకం విద్యార్థులకు ఓ వరం లాంటిదని, ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,విద్యార్థుల కోసం మంచి పథకాలు ప్రవేశపెట్టడమే కాకుండా, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మంచి మంచి కంపెనీలు తీసుకొస్తున్నారని జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వం మాదిరిగా ఇంట్లో ఒక్కరికే తల్లికి వందనం ఇవ్వకుండా ఒక ఇంట్లో ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు ఎంత మంది విద్యార్థులు ఉంటే వారందరికీ తల్లికి వందనం పథకం కింద 15 వేలు చొప్పున వారి వారి ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులకు చదువుతోపాటు పరిసరాల పరిశు భ్రత,పర్యావరణ సమతుల్యతపై అవగాహన కల్పించాలన్నారు.మండల టాపర్ గా నిలిచిన విద్యార్థులను చమర్తి ప్రత్యేకంగా అభినందించి నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. అనంతరం భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి చమర్తి భోజనం చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోందూరు పరిమిళ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా చమర్తి జగన్ మోహన్ రాజు గారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాజంపేట డీడీఓ శంషుద్దీన్ భాను, ఎంపీడీవో వరప్రసాద్, ఎంఈఓ లు నారాయణరావు, సుబ్బరాయుడు,మార్కెట్ చైర్మన్ సుబ్బ నరసయ్య నాయుడు, సింగల్ విండో చైర్మన్ సుబ్రహ్మణ్యం నాయుడు,స్కూల్ కమిటీ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ నాయుడు,రాయల్, ఉపాధ్యాయ సిబ్బంది,పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమాన్ని అణచివేయడం సిగ్గుచేటు

**- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి**

**రాజంపేట (ప్రజా సీమ):**

రాజంపేట బైపాస్ సర్కిల్ వద్ద విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు, వాళ్ల నిరసనకు మద్దతు గా సీపీఎం సిపిఐ సంపూర్ణ మద్దతు తెలిపారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, విద్యార్థుల భవిష్యత్తును గాలికొదిలేసి విద్యా వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈరోజు విద్యార్థి సంఘాలు ఆందోళన కార్యక్రమాలకు వామపక్షాల పార్టీలు సంపూర్ణ తెలిపారు. సిపిఎం ఏరియా కార్యదర్శి చిట్వేల్ రవికుమార్ సిపిఐ పట్టణ కార్యదర్శి సికిందర్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తూ పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం, ప్రశ్నాపత్రాల లీకులు, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం, ప్రభుత్వ విద్యను బలహీనపరిచే విధానాలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని అన్నారు. ఈ వైఫల్యాలకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధ్యత వహించి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి నాయకులు ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వేణు,భాష, మౌలాలి, జాతి, కిషోర్, రమేష్ సిపిఐ నాయకులు రమణ, సురేష్, మల్లీ తదితరులు పాల్గొన్నారు.



# విద్యారంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**- విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిన మంత్రి లోకేష్**

**- టిడిపి సీనియర్ నేత ఆర్.జె వెంకటేష్ ప్రశంసలు**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

కూటమి ప్రభుత్వ పాలనతో ఏపీలో విద్యారంగానికి మహర్దశ వచ్చిందని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారని తెలుగుదేశం సీనియర్ నేత ఆర్.జె వెంకటేష్ ప్రశంసించారు.శు క్రవారం నిమ్మనపల్లి మండలం,రాచవేటివారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ (పిటీఎం - 4.0) పండుగ వాతావరణంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ఆర్.జె వెంకటేష్ ముఖ్యఅతిథిగా విచ్చేయగా గ్రామకమిటీ అధ్యక్షుడు మల్లికార్జున, శ్రీనివాసులు, వేణుగోపాల్ రెడ్డి,మోహన్ రెడ్డిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆర్.జె వెంకటేష్ మాట్లాడుతూ గతంలో సామాన్య,మధ్యతరగతి కుటుంబాల వారు విద్యను అభ్యసించాలంటే అనేక సవాళ్లు ఎదురయ్యేవన్నారు.ప్రస్తుతం ఆ పరిస్థితి లేదని,ఓ బిడ్డ జన్మించినప్పటి నుండి ఉన్నత విద్యను అభసించే వరకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందన్నారు.పురిటిబిడ్డ నుండి ఏడాది వరకు తల్లికి ఇంటివద్దకే పౌష్టికాహారం అందిస్తోందన్నారు.అనంతరం అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం విద్యాబుద్ధులు నేర్పించడం జరుగుతుందన్నారు.ఇక 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు యూనిఫామ్,పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు ఉచితంగా అందిస్తున్నామని ,ఒకటి నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు చదివే విద్యార్థుల తల్లుల ఖాతాలో తల్లికి వందనం కింద ప్రతి ఏడాది రూ.13 వేలు జమ చేస్తున్నామన్నారు.ఇకపోతే విద్యార్థులు విద్యా ప్రగతి పాఠశాలలో మౌలిక సదుపాయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు మెగా పేరెంట్స్ మీట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .రాచవేటివారిపల్లె పంచాయతీకి ఒకే పాఠశాల ఉందని,ఈ పాఠశాల స్థలాన్ని రామచంద్రారెడ్డి అనే వ్యక్తి విరాళంగా ఇచ్చారని గతంలో ప్రాథమిక పాఠశాలగా ఉన్న ఈ పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా మార్పు చెందిందన్నారు .గతంలో పాఠశాల అభివృద్ధికి సర్పంచిగా నా భార్య,తాను ఎంతో కృషి చేశామని గుర్తుచేశారు.విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను చక్కగా సద్వినియోగం చేసుకుని అద్భుత ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# తల్లికి వందనం కోసం క్యూ లైన్ లలో తల్లులు.

**రాజంపేట (ప్రజా సీమ):**

రాజంపేట పట్టణంలో శుక్రవారం తపాలా కార్యాలయం వద్ద తెల్లవారుజాము నుండి పిల్లల తల్లులు క్యూ కట్టారు. రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల బ్యాంక్ అకౌంట్లో ఒక్కొక్క విద్యార్థికి 13 వేల రూపాయలు చొప్పున నిధులు విడుదల చేసింది. ఈ అకౌంట్లో జమైన డబ్బులను తీసుకునే దానికి పోస్ట్ ఆఫీస్ కార్యాలయాల చుట్టూ క్యూ కడుతున్నారు.





# విద్యార్థులలో మార్పుకు తల్లిదండ్రులు కృషి చేయాలి

**- పోర్డ్ సంస్థ డైరెక్టర్ జిల్లా లలితమ్మ సూచనలు**

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పోర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులకి,పిల్లలను ఏవిధంగా అర్థం చేసుకోవాలి,పిల్లలు చెప్పినవి ఏవిధంగా స్వీక రించాలి,ఏవిధంగా పిల్లలకి కుటుంబ పరిస్థితులను అర్థమయ్యే విధంగా చెప్పగలగాలనే అంశాలపైన సమిష్టి చర్చల ద్వారా అవగాహన కల్పిస్తూ శిక్షణ ఇవ్వడం జరుగుతోందని ఫోర్డ్ సంస్థ డైరెక్టర్ జిల్లా లలితమ్మ స్పష్టం చేశారు.పిల్లల విషయంలో తల్లిదండ్రులు సమయం కేటాయించి,విద్యాభివృద్ధిలో వారి ఆసక్తిని గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు.ప్రతిరోజు తల్లి దండ్రులు పిల్లలతో సమయం కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుతం సామాజిక మాధ్యమాలు ఎక్కువ కావడం వలన పిల్లల ప్రవర్తన,వ్యవహారశైలిపైన తల్లిదండ్రులు పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఇందులో భాగంగా ఆటపాటలు,క్రీడా పోటీలు నిర్వహించి,అలాగే సమిష్టిగా చర్చలు జరిపి తద్వారా పిల్లల పట్ల ఏవిధంగా ముందుకు వెళ్లాలనే అంశాలపైన ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు.ఈ క్రమంలో బాలల సంఘాల ద్వారా బాలలకి,తల్లి దండ్రులకు, సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు.ఇందులో భాగంగా మదనపల్లెలో కుమారపురం, గాంధీపురం ,టిఎన్ఆర్ కాలనీతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు మరో 16 కాలనీలలో,పెద్దమండ్యం మండలంలో 41 గ్రామాలలో ఈ కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామని వివరించారు.ప్రతి తల్లితండ్రి పిల్లలు బడికి వెళుతున్నప్పుడు,ఇంటికి వస్తున్నప్పుడు గమనించాల్సిన ఆవశ్యకత నెలకొందన్నారు.40 మంది తల్లిదండ్రులను గ్రూపుగా ఏర్పాటు చేసి వారికి నాలుగు పర్యాయలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,ప్రతి 15 రోజులకు ఒక పర్యాయం శిక్షణ ఉంటుందన్నారు.తద్వారా తల్లిదండ్రుల్లో మార్పు వస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పోర్డ్ సంస్థ బృందం సభ్యులు నర సింహులు ,ప్రభావతి,సుభా షిణి,జయలక్ష్మిలు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# భాటవారిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా మెగా పీటీఎం 4.0





**కలకడ ప్రజాసీమ :**

అన్నమయ్య జిల్లా కలకడ మండలంలోని భాటవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్మెగా (పీటీమ్ 4.0)ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఆహ్వానిత అతిథులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో విద్యార్థుల విద్యా పురోగతి, హాజరు, క్రమశిక్షణ, భవిష్యత్ లక్ష్యాలు, ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న విద్యా సౌకర్యాలు, తల్లిదండ్రుల భాగస్వామ్యం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పరస్పర సహకారంతో పనిచేయాల్సిన అవసరాన్ని వక్తలు నొక్కిచెప్పారు. కార్యక్రమానికి హాజరైన తల్లిదండ్రులకు ప్రత్యేకంగా రుచికరమైన భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు వై. వెంకటరమణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సహకారంతో విజయవంతంగా నిర్వహించబడింది. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, దాతలు, అతిథులందరికీ ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పీజీఆర్ఎస్ సేవలపై ప్రజల అభిప్రాయాలు నమోదు చేయండి

**ఫీడ్‌బ్యాక్ క్యూ ఆర్ కోడ్‌ను తప్పనిసరిగా వినియోగించాలి**

**కలకడ ఎంపీడీఓ భానుప్రసాద్..**

**కలకడ ప్రజా సీమ :**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా అందిస్తున్న సేవల నాణ్యతను మరింత మెరుగుపరచేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూ ఆర్ కోడ్ను ప్రజలు తప్పనిసరిగా వినియోగించాలని కలకడ ఎంపీడీఓ సూచించారు. ప్రతి సోమవారం మండల కార్యాలయం, గ్రామ పంచాయతీలు మరియు సంబంధిత పీజీఆర్ఎస్ కేంద్రాల్లో నిర్వహించే ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలు తమ వినతులు సమర్పించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన క్యూ ఆర్ కోడ్‌ను మొబైల్ ఫోన్ ద్వారా స్కాన్ చేసి, అందించిన సేవలపై తమ అభిప్రాయాలను నమోదు చేయాలని తెలిపారు. ప్రజల నుంచి అందే ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సేవల నాణ్యతను మరింత మెరుగుపరిచే చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ సూచించినట్లు ఎంపీడీఓ పేర్కొన్నారు. ఈ మేరకు కలెక్టరేట్, మండల కార్యాలయాలు, గ్రామ, వార్డు సచివాలయాలు, నోటీస్ బోర్డులు, హెల్ప్ డెస్కులు, ఫిర్యాదు కౌంటర్లు తదితర ప్రజా ప్రదేశాల్లో పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూ ఆర్ కోడ్‌ను ప్రదర్శించాలని ఆదేశించినట్లు తెలిపారు. మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పీజీఆర్ఎస్ సేవలపై తమ విలువైన అభిప్రాయాలను నమోదు చేసి, ప్రజా సేవల మెరుగుదలకు సహకరించాలని కలకడ ఎంపీడీఓ విజ్ఞప్తి చేశారు.




# తల్లికి వందనం పథకంతో విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా

**పీలేరు ఎంపీపీ పాఠశాలలో అవగాహన కార్యక్రమం**

**పీలేరు ప్రజా సీమ;**

అన్నమయ్య జిల్లా పీలేరు గ్రామంలోని ఆర్టీసీ నల్లగుట్టలో ఉన్న ఎంపీపీ పాఠశాలలో "తల్లికి వందనం" పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా సంక్షేమ కార్యక్రమాలను అభినందిం చారు. కార్యక్రమంలో మీడియా కోఆర్డినేటర్ పోలిశెట్టి సురేంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనల మేరకు రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చదువుకోవాలనే లక్ష్యంతో "తల్లికి వందనం" పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతున్నా ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 13,000 చొప్పున ఆర్థిక సహాయం అందించడం, యూనిఫాం, షూలు, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు కల్పించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలల విద్యను మరింత బలోపేతం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శశి మేడం, ఉపాధ్యాయ బృందం, గంగమ్మగుడి ఆలయ చైర్మన్ రామకృష్ణారెడ్డి, వెంకటరమణారెడ్డి, యువ నాయకుడు రెడ్డి ముని, ఆర్టీసీ నల్లగుట్ట తెలుగు దేశం పార్టీ నాయకులు క్రాంతి, శ్రీనాథ్, రమాదేవి, చంద్రలేఖ, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఒంటిమిట్ట జెడ్పీ హైస్కూల్‌లో ఘనంగా మెగా పేరెంట్--టీచర్ మీటింగ్








**ఒంటిమిట్ట(ప్రజా సీమ)**

ఒంటిమిట్ట జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్--టీచర్ మీటింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో సుజాత, ఎస్సై శ్రీనివాసులు, వైద్యురాలు డాక్టర్ భావన, ఎంఈఓ వీరశేఖర్, బ్రహ్మయ్య, హెడ్మాస్టర్ రవీంద్రతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పాఠశాలతో నిరంతరం అనుసంధానంగా ఉండాలని సూచించారు. ఎస్సై శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, ట్రాఫిక్ నిబంధనలు, సైబర్ భద్రతపై అవగాహన పెంచుకోవాలని, తల్లిదండ్రులు పిల్లలపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలని సూచించారు. ఇక్కడే విద్యాభ్యాసం పూర్తి చేసి ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న డీటీ ఆంజనా గౌరీ తన అనుభవాలను పంచుకుంటూ, ప్రభుత్వ పాఠశాలల నుంచే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థులకు ప్రేరణనిచ్చారు. డాక్టర్ భావన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారం ఎంతో ముఖ్యమని, తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. హెడ్మాస్టర్ రవీంద్ర మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపుతో పాటు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. పాఠశాలకు గ్రౌండ్ అభివృద్ధి, కాంపౌండ్ వాల్ నిర్మాణం వంటి పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఎంఈఓ వీరశేఖర్ మరియు బ్రహ్మయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను ప్రతిరోజూ సమయానికి పాఠశాలకు పంపించాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాఠశాల బస్సు సదుపాయాన్ని వినియోగించి అదే బస్సులో రాకపోకలు సాగించేలా చూడాలని సూచించారు. పిల్లల భద్రత, చదువు, క్రమశిక్షణ విషయంలో తల్లిదండ్రులు మరింత బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ సందర్భంగా కొత్తపల్లి బొబ్బిలి రాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, తల్లిదండ్రులు పిల్లల విద్య, నైతిక విలువలు, క్రమశిక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం విద్యాభివృద్ధి కి కట్టుబడి ఉందన్నారు. తల్లికివందనం విద్యార్థుల తల్లిదండ్రులు కళ్ళలో ఆనందం వెల్లివిరిసింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ రవీంద్ర కుమార్, ఉపాధ్యాయులు రామ నిరంజనమ్మ...జబూ ప్రత్యూష...మీా వెంకట సుబ్బయ్య... షేక్ రౌఫ్ బాష..... సూర్య ప్రకాష్...వెంకట నాయుడు..ఖాజా మొహిద్దీన్...సంధానీ బాషా....అధికారులు, విద్యా కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు. పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీశైలం దేవస్థానం చైర్మన్ ను కలిసిన కూటమి నాయకులు

**సిద్ధవటం (ప్రజా సీమ )**

శ్రీశైలం దేవస్థానం చైర్మన్ పోతుకుంట రమేష్ నాయుడును శుక్రవారం ఉదయం రాజంపేట తన నివాసంలో కలిసిన సిద్ధవటం మండల కూటమి నాయకులు ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ మండలంలోని పలు దేవాలయాల గురించి చైర్మన్ కు వివరించడం జరిగిందని సిద్ధవటం మండలం జ్యోతి గ్రామంలో జ్యోతి సిద్దేశ్వర స్వామి ఆలయం గురించి, సిద్ధవటం పెన్నా నది ఒడ్డున ఉన్న కామాక్షి సమేత సిద్ధవటేశ్వర స్వామి ఆలయాల అభివృద్ధి గురించి వినతిపత్రం అందజేసిన కూటమి నాయకులు చైర్మన్ సానుకూలంగా స్పందించారు అని కూటమి నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి, సిద్ధవటం సింగల్ విండో చైర్మన్ దారపునేని దశరథ రామానాయుడు, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, జ్యోతి గ్రామం మాజీ సర్పంచ్ ప్రతినిధి, రవి శేఖర్ రెడ్డి, కాకర్ల భాస్కర్ రెడ్డి, ఆనందం మోహన్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు





# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

**- తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు.**

**రాజంపేట పట్టణం - నియోజకవర్గ పార్టీ కార్యాలయం - రాజంపేట.**

**రాజంపేట (ప్రజా సీమ):**

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు పార్టీ ఆదేశానుసారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను చమర్తి జగన్ మోహన్ రాజు స్వీకరించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యలను ఆయా శాఖల అధికారులు పరిశీలించి, వెంటనే సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆసమస్యపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులదేనని జగన్ మోహన్ రాజు స్పష్టం చేశారు. అంతకుముందు ప్రతి వినతిని అధికారులతో పరిశీలించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని చమర్తి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# జ్యోతిలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి**

**సిద్ధవటం (ప్రజా సీమ )**

సిద్ధవటం మండలం జ్యోతి గ్రామంలో యంపీపీయస్ స్కూలు నందు శుక్రవారం ఉదయం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండవసారి తల్లికి వందనం ద్వారా పిల్లల తల్లిదండ్రుల ఖాతాలలో డబ్బులు జమ చేయడం జరిగిందని వారన్నారు ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుతూ ఉంటే అందరికీ తల్లికి వందనం డబ్బులు జమ అవడం జరుగుతుంది అని వారు తెలిపారు పిల్లల తల్లిదండ్రుల ముఖాలలో చిరునవ్వుతో ఉన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి పిల్లల తల్లిదండ్రులు శుభాకాంక్షలు సంతోషాన్ని వ్యక్తపరిచారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి తిరిగే లేదన్నారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు స్వీట్లు చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



ప్రజాసీమ

# విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడాలి

సిద్ధవటం (ప్రజా సీమ)

విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు కూడా కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారిణి శివకుమారి తెలిపారు. సిద్ధవటం ఎగవపేటలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం సునీత అధ్యక్షతన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం(జ్ఞా) నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల ప్రత్యేక అధికారిణి విచ్చేసి ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం ఎన్నో మౌలిక వసతులు కల్పిస్తోందని, విద్యార్థులు తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తల్లికి వందనం పథకం కుటుంబంలోని అందరి పిల్లలకు ప్రభుత్వం మంజూరు చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం ఎంపీడీవో(కార్యక్రమ ప్రత్యేక అధికారిణి ) పణి రాజకుమారి, ఎంఈఓ- 1 నాగరత్న, ఎంఈఓ -2 అరుణ పాఠశాల బాధ్య ప్రధానోపాధ్యాయురాలు సునీత, మరికొందరు ప్రసంగించారు. అనంతరం విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతల(తల్లులు )కు అధికారులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగరాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు




## రైతులు, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం విద్యుత్, డి ఇ కలిసిన సిద్దవటం టీడీపీ నాయకులు

సిద్దవటం ప్రజా సీమ

టీడీపీ రాజంపేట ఇంచార్జి చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాల మేరకు లింగంపల్లి, కడపాయపల్లె రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎలక్ట్రికల్ డివిజనల్ ఇంజినీర్ రాజశేఖర్ రెడ్డి ని సిద్దవటం టీడీపీ నాయకులు కలిశారు. సిద్దవటం మండల సింగిల్ విండో చైర్మన్ దారపనేని దశరథ రామానాయుడు ఆధ్వర్యంలో వెళ్లిన నాయకులు, కడపాయ పల్లె లింగంపల్లి రైతులు వరి నాట్లు కోసం ఉదయం పూట మోటార్ల కరెంటు వదలాలని రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను డి ఇ గారికి విన్నవించారు. సమస్యను సానుకూలంగా స్పందించిన డి ఇ రాజశేఖర్ రెడ్డి వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, సమస్య పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ "కూటమి ప్రభుత్వంలో 'రైతే రాజు' అనే నానుడిని అక్షరాలా పాటిస్తున్నాం. రైతులకు సంబంధించిన ఏ సమస్య అయినా నియోజకవర్గ ఇంచార్జి శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారి ఆధ్వర్యంలో పరిష్కరిస్తున్నాం" అని సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా చేనేత కార్మికులకు అమలవుతున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రతి చేనేత కార్మికుడికి అందేలా చర్యలు తీసుకోవాలని డి ఇ గారిని మాధవరం 1 చేనేత నాయకుడు సిద్ధవటం మండల ఐటీడీపీ అధ్యక్షులు హరిప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం మండల సింగిల్ విండో చైర్మన్ శ్రీ దారపనేని దశరథ రామానాయుడు, కడపయపల్లి సీనియర్ తెలుగుదేశం నాయకులు ప్రసాద్ నాయుడు, పాలకొండ యాదవ్, సిద్ధారెడ్డి, కొండయ్య నాయుడు, మాధవరం వన్ యువ నాయకుడు పెగడ హరిప్రసాద్ తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# మహాకవి గుర్రం జాషువా

## వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

పీలేరు ప్రజాసీమ :

మహాకవి, సాహిత్య రత్న గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా పీలేరు పట్టణంలోని భారతీయ అంబేద్కర్ సేన కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. భారతీయ అంబేద్కర్ సేన నాయకుడు గుండ్లూరి రవీంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పాలకుంట శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ, గుర్రం జాషువా సమాజంలో ఉన్న అంటరానితనం, కుల వివక్ష, సామాజిక అసమానతలపై తన అక్షరాలనే ఆయుధంగా చేసుకుని పోరాడిన గొప్ప కవి అని కొనియాడారు. ఇతర కవులు ప్రకృతి అందాలను వర్ణిస్తే, జాషువా మాత్రం అణగారిన వర్గాల బాధలను తన కవిత్వంలో ప్రతిబింబించారని అన్నారు. జాషువా రచించిన 'గబ్బిలం' కావ్యం దళిత సమాజ ఆవేదనకు ప్రతీకగా నిలిచిందని, అలాగే 'ఫిరదౌసి', 'ముంతాజ్ మహల్' వంటి కావ్యాలతో తెలుగు సాహిత్యానికి విశిష్ట గుర్తింపు తీసుకొచ్చారని పేర్కొన్నారు. నేటి యువత, విద్యార్థులు జాషువా చూపిన సామాజిక చైతన్యం, సమానత్వ భావజాలాన్ని ఆదర్శంగా తీసుకుని కుల, మత వివక్షలేని సమసమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన నాయకులు గుండ్లూరి రవీంద్ర, పల్లెపోగు హరినాథ్, ముల్లంగి గురవయ్య, శివకుమార్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులపై దాడులు కేంద్ర ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం

- కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ రాజీనామా చేయాలి

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ డిమాండ్

మదనపల్లె (ప్రజా సీమ)

: భారత జాతీయ యువజన కాంగ్రెస్ (ఐవైసీ) దేశవ్యాప్తంగా చేపట్టిన ఛాత్రోన్ కి గూంజ్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి రెడ్డి చైతన్య ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి నాయకత్వంలో శుక్రవారం అన్నమయ్య జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలలను సందర్శించి విద్యాసంస్థల బంద్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లాలోని దాదాపు అన్ని విద్యాసంస్థలు విద్యార్థులకు మద్దతుగా స్వచ్ఛందంగా బంద్ పాటించి మూసివేయడం జరిగింది. స్థానిక సత్సంగ్ స్కూల్‌లో గురుపౌర్ణమి కార్యక్రమం నిమిత్తం కొంతమంది విద్యార్థులు,సిబ్బంది మాత్రమే ఉండగా విద్యార్థి సంఘాల విజ్ఞప్తి మేరకు వారిని వెంటనే ఇళ్లకు పంపించి పాఠశాలను కూడా మూసివేయడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్డి చైతన్య,శరత్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ నీట్ ప్రశ్నాపత్రం లీక్ దేశ విద్యార్థులను మోసం చేసిన అతిపెద్ద ఘటన అని,కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వల్ల లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని,నేడు భారత విద్యా వ్యవస్థ ఐసీయూలో ఉన్న పరిస్థితి ఏర్పడిందని,పరీక్షా విధానంపై విద్యార్థులు పూర్తిగా విశ్వాసం కోల్పోయారని తీవ్రంగా విమర్శించారు. విద్య అనేది సమాఖ్య వ్యవస్థ స్ఫూర్తికి అనుగుణంగా రాష్ట్రాల హక్కులను గౌరవించే అంశం. విద్యార్థుల నమ్మకాన్ని దెబ్బతీసే విధానాలను కేంద్ర ప్రభుత్వం విద్యార్థులపై రుద్దకూడదన్నారు. నీట్ పేపర్ లీక్‌కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని,దేశ విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని,అలాగే ఈ లీక్‌కు బాధ్యులైన ప్రతి ఒక్కరిని గుర్తించి చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె పవన్ తేజ పై విజయవాడలో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ విజయవాడలో బీజేపీ రౌడీ నాయకుల ప్రవర్తన పూర్తిగా ఖండనీయమైనది. మా రాష్ట్ర అధ్యక్షుడు నూనె పవన్ తేజపై అమానవీయంగా దాడి చేసి ఆయన కాలికి తీవ్ర గాయాలు కలిగించడం ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడి అని ప్రజాస్వామ్యంలో హింసకు స్థానం లేదన్నారు. విద్యార్థుల న్యాయమైన ఉద్యమానికి మద్దతుగా నిలిచిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకులురాహుల్ గాంధీ,అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ వాద్రా,డి.కె.శివకుమార్,వి.డి.సతీశన్ మరియు తలపతి సి.జోసెఫ్ విజయలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మా డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోతే భారత జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసనలను మరింత ఉధృతంగా ప్రజాస్వామ్యబద్ధమైన ఉద్యమాలను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వలిగేశ్వర్,జీవన్,రాజు,ఉమాశంకర్,భానుప్రకాశ్ రెడ్డి,మహమ్మద్ అలీతోపాటు యువజన కాంగ్రెస్ నాయకులు,విద్యార్థి సంఘాల ప్రతినిధులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.




# భవిష్యత్తు బాగుండాలి అంటే సమన్వయం అవసరం







పుల్లంపేట,ప్రజా సీమ:

పుల్లంపేట మండలంలో పుత్తనవారిపల్లి దగ్గరనున్న ఏ.పీ మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ లీలా శ్రీహరి ఆధ్వర్యంలో జరిగిన మెగా పేరెంట్స్ డే సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న పుల్లంపేట తహసిల్దార్ మురళి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా ఎదగాలని, ఇప్పటి నుండే బాగా చదివి మంచి మార్కులు సంపాదించి తల్లిదండ్రులకు గురువులకు మంచిపేరుతేవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినతల్లికివందనంద్వారాఎవరికైనా ఏదైనా ఆధార్ అప్డేట్, రెవెన్యూ సమస్యలుఉండినగదుఅందనిచోతమదృష్టికి తీసుకురావాలని,వారికికూడావచ్చేటట్లుచేనిస్తామనితెలియజేశారు. అనంతరం మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసి పిల్లలకు అందించే ఆహారంలో ఎటువంటి తేడాలు వచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎం.ఈ.వో చక్రధర్ మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుండి బాగా కష్టపడి చదివివచ్చే సంవత్సరం మోడల్ స్కూల్ నుంచిమంచి

ర్యాంకులురా వాలని తెలియజేశారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లీలాశ్రీహరి మాట్లాడుతూ, విద్యార్థులు బాగా కష్టపడిచదివి ఉపాధ్యాయులకు,మోడల్ స్కూల్ కు మంచి పేరు తేవాలనిహితోపదేశంచేశారు. ఏ.ఎస్.ఐసుబ్బయ్యమాట్లాడుతూ విద్యార్థులు స్కూలుకు వచ్చేటప్పుడు,పోయేటప్పుడు బస్సు, ఆటోలో ఎక్కేటప్పుడు దిగేటప్పుడు జాగ్రత్తలను పాటించాలని సూచించారు. పుల్లం పేటమండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుకా పెర్ల.చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తల్లికి వందనం పథకం ఇది స్త్రీలకు ఇచ్చే గౌరవం అని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల కొరకు ఐటి,ఏ.ఐవ్యవస్థలను తీసుకొచ్చారనిఅందులోభాగంగానేవిద్యార్థులకుటాబ్లు,ల్యాప్టాప్ లు మంచి బట్టలు బ్యాగులు పుస్తకాలుఅందజేస్తున్నారని తెలియజేశారు .తల్లికి వందనం నగదునుతల్లిదండ్రులు తమ పిల్లలకుస్కూలుకు సంబంధించిన వస్తువులు,పుస్తకాలు చదువులకు ఉపయోగించి వారి భవిష్యత్తుకు ఉజ్వల బాటలువేయాలని,తమపిల్లలు ఇంటికి వచ్చిన వెంటనే ఇచ్చిన హోంవర్క్ నుపూర్తి చేపించి, పిల్లలకు సెల్ ఫోన్ దూరంగా ఉంచాలని అవసరం మేరకే సెల్ ఫోను వినియోగించు కునేటట్లు చూడాలని అలాగే ఉపాధ్యాయులపట్ల గౌరవంతో మెలిగి మంచి క్రమశిక్షణగా ఉండేటట్లు తల్లిదండ్రులు పిల్లలకు మంచి నడవడికను నేర్పిస్తే మంచి ఫలితం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎం సి చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, రవికుమార్ రెడ్డి, మోడల్ స్కూల్ టీచర్లు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కొందరు రెవెన్యూ అధికారుల తీరుతో ఇబ్బందులు

## - కార్గిల్ విజయ్ దివస్ వేడుకలకు మాజీ సైనికులు దూరం

## - సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు స్పష్టం

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లాలో మాజీ సైనికుల పట్ల రెవిన్యూ అధికారుల వైఖరికి నిరసనగా జిల్లావ్యాప్తంగా కార్గిల్ విజయ్ దివస్ జరుపుకోవడం లేదని మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు ప్రకటించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదనపల్లె ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న 6సెంట్లు మాజీ సైనిక్ భవన్ ను మాజీ సైనికుల సమావేశం కావడానికి,సంక్షేమం కొరకు గత 40 సంవత్సరాల నుండి మేము,మా ముందు తరం నాయకులు పోరాటం చేసి సాధించుకున్నామని,అయితే అందులో నిబంధనలు ఉల్లంఘించారని,దాన్ని తిరిగి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవడంపైన తిరిగి పొందడానికి సుప్రీం కోర్ట్ వరకు వెళ్ళడం జరిగిందని గుర్తుచేశారు. అయితే సుప్రీం కోర్ట్ మాజీ సైనికులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో చిత్తూరు లోక్ అదాలత్ లో ఇరుపక్షాలు రాజీ కమ్మని చెప్పిన,మదనపల్లె డిప్యూటీ తహసిల్దార్ మేము రాజీకామని చిత్తూరు కోర్టులో ఆఫిడవిట్ వేశారని,దీంతో రెవెన్యూ అధికారులకు మాజీ సైనికుల పట్ల వున్న చిత్తశుద్ధి ఏమిటో వ్యక్తమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు మాజీ సైనికులంటే చిన్నచూపు అని ప్రశ్నించారు. తమ వయసంతా అడవులు,మంచు కొండలలో గడిపామని,సైనిక్ భవన్ విషయంలో జిల్లా కలెక్టర్,సబ్ కలెక్టర్లతో మాట్లాడి పరిష్కరించే ప్రయత్నం చేయకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. గత 14 ఏళ్లుగా మాజీ సైనికులు 60 మందికి,అప్పటి కాంగ్రెస్ ఏమ్మెల్యే షాజహాన్ బాషా తాము చేపట్టిన నిరసనలు,నిరాహార దీక్షలపై అప్పటి తహసీల్దార్ ను ఒప్పించి మాజీ సైనికులకు ఇంటిపట్టాలు ఇచ్చారు. మీ అభిమాని అనే పేరుతో లోకాయుక్త ఒక కేసు వేయడం మాకు నోటీసులు ఇవ్వడం మేము హాజరైన,ఆ అభిమాని హాజరు కాకపోవడం జరిగిందని గుర్తుచేశారు. దీంతో అ పట్టాలను వెనక్కి



తీసుకోవడం జరిగిందన్నారు. అయితే మాజీ సైనికులకు వెంకప్పకోటలో ఇచ్చిన స్థలం మాకు అవసరం లేదని,వేరేచోట కావాలన్నట్లు నమ్మించి,సగం మంది వద్ద వ్రాయించుకున్నారని,అయితే అధికారులు మాత్రం పట్టాలు ఇస్తామని రాసి ఇవ్వలేదని దీనివలన అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. వంక వడ్డిపల్లిలో రెవిన్యూ అధికారుల వేధింపులతో మాజీ సైనికుని కుమారుడు చనిపోతే ధర్నా చేశామని మాజీ సైనికుల మీద అక్రమ కేసులు పెట్టడంతో కోర్టుకు తిరుగుతున్నామని తెలిపారు. వీటిపై మాజీ సైనికులకు న్యాయం చేసేవారు లేరని,అందుకే కార్గిల్ విజయ్ దివస్ కు దూరంగా ఉండాలని నిర్ణయించుకోవడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు.

ప్రజాసీమ

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన,మెరుగైన సౌకర్యాలు

## - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం

## - వేడుకగా సాగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్

మదనపల్లె (ప్రజా సీమ)

: కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఫలితాలు సాధిస్తున్నారని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం ఉర్దూ హైస్కూల్,మహిళా జూనియర్ కళాశాల,జడ్పీ హైస్కూల్,వివేకానంద పాఠశాలల్లో జరిగిన మెగా పిటిఎం 4.0 సమావేశాల్లో స్థానిక కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు షాజహాన్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లల చదువులకు పెద్దపీట వస్తోందన్నారు,ఇందులో భాగంగా రెండురోజుల క్రితం 10 వేల కోట్ల రూపాయలు తల్లికి వందనం పథకంలో భాగంగా విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు.పిల్లలకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికాహారం అందించడం జరుగుతోందన్నారు.అదేవిధంగా సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్స్ లో భాగంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,యూనిఫాం,నోట్ పుస్తకాలు,షూలు అందజేయడం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థ బలోపేతమై కార్పోరేట్ సంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు వస్తున్నాయన్నారు.విద్యారంగంలో ఏపీ అవలంబిస్తున్న సంస్కరణలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు.అంతేకాకుండా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు చక్కగా సద్వినియోగం చేసుకొని,క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.





# తల్లికి వందనం పథకం రాష్ట్ర విద్యార్థులకు ఓ వరం

## - ఏపీ విద్యావ్యవస్థలో గొప్ప సంస్కరణలకు శ్రీకారం

## - తెలుగుదేశం నేత నాగూర్ వలి హర్షం

మదనపల్లె (ప్రజా సీమ)



: ఏపీలోని కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థలో గొప్ప సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నారని తెలుగుదేశం నేత,ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆఫ్ శీనా) పేర్కొన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ వరుసగా రెండో ఏడాది తల్లికి వందనం నిధులు జమ కావడంతో రాష్ట్రంలోని ప్రతి ఇంట ఆనందం వెల్లివిరిసిందన్నారు.ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉన్నా వారందరికీ తల్లికి వందనం వర్తింపజేయడం చారిత్రాత్మక అధ్యాయమన్నారు.గత వైసిపి ప్రభుత్వం ఇంటిలో కేవలం ఒక్క విద్యార్థికే అమ్మ ఒడి పథకం అమలు చేసి చేతులు దులుపుకుందని విమర్శించారు.ప్రతి ఏడాది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.13 వేలు జమచేసి వారి విద్యాభివృద్ధికి బాటలు వేస్తున్నామన్నారు.తల్లికి వందనం పథకంతోపాటు విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్,స్కూల్ బ్యాగ్,నోటు పుస్తకాలు,పాఠ్య పుస్తకాలను అందిస్తూ విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టిందన్నారు.అంతేకాకుండా విద్యార్థులకు పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్నారన్నారు.ఇంతటి గొప్ప మార్పులు కేవలం మంత్రి నారా లోకేష్ వల్లే సాధ్యమైందని కొనియాడారు.కావున విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను చక్కగా వినియోగించుకోవాలని,క్రమశిక్షణ,పట్టుదలతో చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని తద్వారా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# లక్కిరెడ్డి మాతృమూర్తికి నివాళులు అర్పించిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి.

రైల్వే కోడూరు ప్రజా సీమ :

రైల్వే కోడూరు మండలం యానాదిపల్లి గ్రామం నందు లక్కిరెడ్డి నారాయణ రెడ్డి మాతృమూర్తి రామలక్షమ్మ స్వర్గస్తులయ్యారని తెలుసుకున్న వైసి పి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు రామిరెడ్డి ధ్వజారెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పార్తివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ధ్వజారెడ్డి వెంట నివాళులు అర్పించిన వారిలో సర్పంచులు హరికృష్ణ రెడ్డి ,ఆర్వి రమణ,ఎంపిటిసి నూక మహేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, రెడ్డయ్య రెడ్డి, షఫీ, మణి మరియు తదితరులు వున్నారు .



# ప్రభుత్వ పాఠశాలల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం.





## ఎమ్మెల్యే అరవ శ్రీధర్ , యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి.

రైల్వే కోడూరు (ప్రజా సీమ ),

ఓబులవారిపల్లి మండలం ముక్కావారిపల్లిలో నిర్వహించిన తల్లితండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ,రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌చార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి మరియు ముక్కా సాయి వికాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని తెలిపారు.గత ఏడాది ఇచ్చిన హామీ మేరకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముక్కా వరలక్ష్మి నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. పద్మశ్రీకి రూ.15,000, మధుప్రియకు రూ.10,000, సింధు బైరవికి రూ.5,000,బహుమతులను అందించారు. ఈ సందర్భంగా అరవ శ్రీధర్ , ముక్కా వరలక్ష్మి లు విద్యార్థులతో కలిసి డొక్కా సీతమ్మ భోజనంలో పాల్గొని వారితో ఆత్మీయంగా ముచ్చటించారు. పాఠశాలలో అవసరమైన సౌకర్యాల గురించి విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకుని, వారికి కావాల్సిన వసతులన్నీ అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.పాఠశాలకు ప్రత్యేకంగా కిచెన్ ఏర్పాటు చేయిస్తానని ముక్కా వరలక్ష్మి ప్రకటించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తోందని నాయకులు తెలిపారు.ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా బలోపేతం చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆధునిక సౌకర్యాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు.ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం కంటే గొప్ప పెట్టుబడి మరొకటి లేదని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పిల్లలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎప్పుడూ తమ వంతు సహకారం అందిస్తానని, విద్యాభివృద్ధి కోసం నిరంతరం అండగా ఉంటానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన తాడు లాగే పోటీ మరియు పిల్లల డాన్స్ కార్యక్రమాన్ని అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి గారు విద్యార్థులతో కలిసి వీక్షించి ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో మరోసారి సత్తాచాటిన మిట్స్

## - ఆలిండియా ఇంజినీరింగ్ కళాశాలల జాబితాలో 140వ ర్యాంకు

## - ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ్ భాస్కర్ చౌదరి హర్షం

మదనపల్లె (ప్రజా సీమ)

: మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ప్రతిష్టాత్మక ది వీక్--హంసా రీసెర్చ్ సర్వే - 2026 విడుదల చేసిన ఇండియాస్ బెస్ట్ కాలేజెస్ ర్యాంకింగ్స్‌లో జాతీయ స్థాయిలో విశిష్ట స్థానాలను దక్కించుకున్నట్లు మిట్స్ వ్యవస్థాపకులు మరియు ఛాన్సలర్ డాక్టర్ నాదెళ్ల విజయభాస్కర్ చౌదరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సర్వేలో మిట్స్‌కు ఆల్ ఇండియా ఇంజినీరింగ్ కళాశాలల విభాగంలో 140వ ర్యాంకు,దేశంలోని ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలలో 114వ ర్యాంకు,దక్షిణ భారత ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలలో 74వ ర్యాంకు,అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలలో 11వ ర్యాంకు లభించడం విశ్వవిద్యాలయం సాధిస్తున్న విద్యా ప్రగతికి నిదర్శనమని పేర్కొన్నారు. విద్యా ప్రమాణాలు,పరిశోధన మరియు ఆవిష్కరణలు, పరిశ్రమలతో అనుసంధానం, విద్యార్థుల ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాలు ,అధ్యాపకుల నైపుణ్యం, పరిశోధనా వాతావరణం ,విద్యార్థి అభివృద్ధి వంటి పలు కీలక ప్రమాణాల ఆధారంగా నిర్వహించిన సమగ్ర మూల్యాంకనంలో మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఈ ప్రతిష్టాత్మక గుర్తింపును పొందిందన్నారు.విద్యా నాణ్యత,పరిశోధన, ఆవిష్కరణలు,పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యవంతులైన ఇంజినీర్లను తీర్చిదిద్దడంలో మిట్స్ నిరంతరం కృషి చేస్తోందని,ది వీక్-హంసా అందించిన ఈ జాతీయ స్థాయి ర్యాంకింగ్ విశ్వవిద్యాలయం సాధిస్తున్న అకడమిక్ ప్రగతి,పరిశోధన ప్రతిభ,పరిశ్రమలతో బలమైన అనుసంధానం మరియు అత్యుత్తమ ప్లేస్‌మెంట్ అవకాశాలకు నిదర్శనమని తెలిపారు.ఆధునిక



ప్రయోగశాలలు,పరిశోధనా కేంద్రాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు,అంతర్జాతీయ ప్రమాణాల బోధన,పరిశ్రమలతో భాగస్వామ్యాలు,గ్లోబల్ ఎక్స్‌పోజర్ మరియు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విశ్వవిద్యాలయం అందిస్తున్న అవకాశాల ఫలితంగానే ఈ గౌరవం దక్కిందన్నారు.ఈ విశిష్ట విజయానికి సహకరించిన అధ్యాపకులు,సిబ్బంది,విద్యార్థులు,పూర్వ విద్యార్థులను వ్యవస్థాపకులు మరియు ఛాన్సలర్ డాక్టర్ నాదెళ్ల విజయభాస్కర్ చౌదరి,ప్రో-ఛాన్సలర్ నాదెళ్ల ద్వారకనాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల మరియు వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ అభినందిస్తూ అకడమిక్ ఎక్సలెన్స్,ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్,ఇండస్ట్రీ కనెక్ట్,ప్లేస్‌మెంట్ సక్సెస్ రంగాలలో మిట్స్ సాధిస్తున్న విజయాలకు ఈ ర్యాంకింగ్ మరో ప్రతిష్టాత్మక మైలురాయిగా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు.

# నీట్ పేపర్ లీకేజ్ నిరసిస్తూ గొల్లప్రోలులో విద్యాసంస్థల బంద్

## కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్

కాకినాడ జిల్లా (ప్రజా సీమ)

గొల్లప్రోలు రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు చేపట్టిన బంద్ లో భాగంగా కాకినాడ జిల్లా గొల్లప్రోలు పట్టణ, మండల పరిధిలోపి డి యస్ యు (విజృంభణ) మరియు అఖిలభారత కార్మిక సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. విద్యార్థి సంఘాల పిలుపుమేరకు పలు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా సెలవు ప్రకటించాయి. ఈ సందర్భంగా ఎ ఐ ఎఫ్ టి యు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజ్ నిరసిస్తూ, కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని, విద్యా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన చేపడుతున్న విద్యార్థులపై, యువకులపై అత్యంత దారుణంగా లాఠీచార్జ్ చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం చాలా దుర్మార్గమని, ఈ దాడికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద రాష్ట్రాల్లో ఉన్న విద్యార్థి విద్యాసంస్థలు సమస్యలు పరిష్కరించాలని పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతున్న విద్యార్థులకు పలు రాష్ట్రాలు మద్దతు తెలుపుతుంటే మన కూటమి ప్రభుత్వం మాత్రం విద్యా సమస్యలు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తూ, కనీస మద్దతు తెలుపకుండా రాష్ట్రంలో మెగాపేరెంట్స్ మీటింగ్ లు పెట్టుకుంటూ పండగలు చేసుకుంటున్నాయని, దీనిని విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని తెలిపారు. అలాగే ఎ ఐ ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు డి నారాయణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగం సర్వనాశనం




అయిందని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మరింత దిగజారిపోయిందని ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాలనిఅయన విజ్ఞప్తి చేశారు బందుకు సహకరించిన ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు కాకి వీర మానస లక్ష్మి, కాకి సంతోషి,కార్మిక సంఘు నాయకులు కేశవరపు వీరన్న, గొర్ల శివ ,నగేష్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# నూరి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం

ప్రొద్దుటూరు జూలై 24 ప్రజా సీమ

: ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 25వ వార్డు మట్టి మసీద్ వీధి లో ఉన్న ఉర్దూ ఎలిమెంటరీ స్కూల్ లో ప్రధాన ఉపాధ్యాయురాలు ఆధ్వర్యంలో శుక్రవారం తల్లితండ్రులు -ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధి గా టిడిపి మైనార్టీ నాయకులు, 25 వ వార్డు ఇన్చార్జి నూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తల్లికి వందనం పథకం ఏవిధంగా పిల్లల చదువు కు ఆర్థికంగా ఉపయోగ పడుతుందని విద్యార్థుల తల్లితండ్రులను అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం ద్వారా ఎలాంటి ఇబ్బందులు పడకుండా తమ పిల్లలు అందరిని చదువు కునేందుకు అవకాశం కల్పించిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, విద్యాశాఖ మంత్రి లోకేష్ కి విద్యార్థుల తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేసిన ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థుల తల్లితండ్రులకు బహుమతులు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రొద్దుటూరు కమీషనర్ కు దక్కిన గౌరవం

ప్రొద్దుటూరు జూలై 24 ప్రజా సీమ :

పోలవరం జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను జిల్లాలో సమర్ధవంతంగా నడిపి 4.4 శాతం పాజిటివిటీ ప్రజలలో పెంచి విశేష సేవలు అందించిన ప్రొద్దుటూరు కమీషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలు, అధికారులు సమక్షంలో రంపచోడవరంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక మీద అభినందించారు. పోలవరం జిల్లా, రంపచోడవరం, జూనియర్ కాలేజీలో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ రాష్ట్రస్తాయి ఆత్మీయ సమావేశంలో శ్రీనివాస విశ్వనాథ్ కు మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఈ గౌరవం దక్కింది. ప్రొద్దుటూరు మున్సిపల్ కమీషనర్ గా రాకముందు శ్రీనివాస విశ్వనాథ్ పోలవరం జిల్లాకు పి.జీ.ఆర్.ఎస్ నోడల్ అధికారిగా వ్యవహారించారు.




# ,,మెగా పేరెంట్ పీటీమ్ 4,0 కార్యక్రమల్లో పాల్గొన బిజెపి అధ్యక్షుడు చిట్టా మధు,,

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో ఉన్న బాలురు, బాలికల, ఎలిమెంట్స్, పాఠశాలలు,జూనియర్ కళాశాలలో శుక్రవారం జరిగిన మెగా పేరేంట్స్ పీటీమ్ 4.0 కార్యక్రమంలో పాల్గొన్నా బిజెపి నాయకులు, ఉపాధ్యాయు,తల్లి తండ్రులు సమావేశంలో బిజెపి నాయకులు చిట్టా మధు మాట్లాడుతూ, తల్లిదండ్రులందరూ ఉపాధ్యాయులతో నిష్పటంగా నిజాయితీగా ఉండాలని,విద్యార్థులు సంపూర్ణ వికాసం, ప్రతిభను గురించి,వ్యక్తితం గురించి,అభిప్రాయలు పంచుకోనేలా ఐక్యత కలిసి ఉండాలని, విధ్య అనేది ఇల్లు నుంచి పాఠశాల వరకు ఉండేదనీ విద్యార్థులు భవిష్యత్ కొరకు మనందంరమూ కలిసి కట్టుగా కృషి చేయాలని, కోలుతున్నాము, ఈకార్యక్రమంలో కూటమి నాయకులు, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# స్టాంప్ రైటర్లను తొలగించే జి.ఓ. నెం. 396ను తక్షణమే ఉపసంహరించుకోవాలి - ఇర్ఫాన్ బాషా

ప్రొద్దుటూరు 24 జూలై ప్రజా సీమ:

ప్రొద్దుటూరులో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట స్టాంప్ రైటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్‌డౌన్ నిరసన కార్యక్రమంలో ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ బాషా పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా స్టాంప్ రైటర్ల సమస్యలను తెలుసుకుని, వారికి కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఇర్ఫాన్ బాషా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ. నెం. 396 ద్వారా ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తున్న స్వతంత్ర స్టాంప్ రైటర్లను తొలగించి, వారి స్థానంలో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఫ్రంట్ ఆఫీస్ వ్యవస్థను ఏర్పాటు చేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. స్టాంప్ రైటర్లు కేవలం పత్రాలు రాసే వ్యక్తులు మాత్రమే కాదని, దశాబ్దాల అనుభవంతో ప్రతి డాక్యుమెంట్‌ను చట్టబద్ధంగా, భవిష్యత్‌లో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా రూపొందించే నిపుణులని పేర్కొన్నారు. ఒక సాధారణ వ్యక్తి జీవితాంతం కష్టపడి సంపాదించిన డబ్బుతో ఇల్లు లేదా స్థలం కొనుగోలు చేస్తాడని, కోట్ల రూపాయల విలువైన ఆస్తి అయినా సరే దానికి సంబంధించిన డాక్యుమెంట్ సరిగ్గా తయారుకాకపోతే భవిష్యత్‌లో తీవ్రమైన న్యాయపరమైన సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని అన్నారు.ఈరోజు తయారయ్యే రిజిస్ట్రేషన్ పత్రాలు రాబోయే తరాలకు, వందల సంవత్సరాల పాటు ఆధారాలుగా నిలుస్తాయని, అలాంటి బాధ్యతను అనుభవం లేని వ్యక్తులకు అప్పగించడం ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమని విమర్శించారు.అలాగే నిన్న స్టాంప్ రైటర్స్ సంఘం నాయకులను చర్చలకు పిలిచి, వారిపై ఒత్తిడి తెచ్చి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేయించాలని బెదిరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి, నైతిక విలువలకు విరుద్ధమని ఇర్ఫాన్ బాషా తీవ్రంగా ఖండించారు.ప్రభుత్వం ఈ నిర్ణయంతో భవిష్యత్‌లో సాధారణ ప్రజలపై అధిక భారం పడే అవకాశముందని, డాక్యుమెంట్లలో తప్పులు జరిగితే ప్రజలు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని, అదనపు ఖర్చులు భరించాల్సి వస్తుందని అన్నారు. అంతేకాకుండా అధికారుల



ఆధీనంలో జరిగే వ్యవస్థలో రాజకీయ వివక్షకు కూడా అవకాశం ఉంటుందని, ప్రజలకు సమానమైన సేవలు అందకపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే జి.ఓ. నెం. 396ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, స్టాంప్ రైటర్ల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.అవసరమైతే స్టాంప్ రైటర్ల ఉద్యమంలో వంటా-వార్పు వంటి ఆందోళన కార్యక్రమాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్షంగా పాల్గొంటుందని, వారి న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు పోరాటానికి పూర్తి మద్దతు అందిస్తామని ఇర్ఫాన్ బాషా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గోసంగి సుబ్బారెడ్డి, మైనారిటీ నాయకులు మౌలాలి, షేక్ గౌస్, స్టాంప్ రైటర్స్ అసోసియేషన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్టాంప్ రైటర్లు పాల్గొన్నారు.

# విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి బాటలు వేయాలి






- మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 4.0లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

- పెద్దమండ్యం,కలిచెర్లలో జరిగిన సమావేశాలకు హాజరు

పెద్దమండ్యం (ప్రజా సీమ)

: విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు ,ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయడం ఎంతో కీలకమని అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు.శుక్రవారం పెద్దమండ్యం మండలం కలిచెర్ల జిల్లా పరిషత్ తెలుగు ఉన్నత పాఠశాలలో పండుగ వాతావరణంలో నిర్వహించిన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ 4.0 కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉన్నత పాఠశాలకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కు విద్యార్థులు,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు.అలాగే పాఠశాల నివేదికను ఎంఈఓ చదివి వినిపించారు.పాఠశాల విద్యార్థులతో తల్లికి వందనం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, విద్యా శాఖకు భారీగా బడ్జెట్ కేటాయింపులు చేయడం ద్వారా ప్రభుత్వం విద్యపై ఉన్న నిబద్ధత స్పష్టమవుతోందన్నారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో తల్లి దండ్రుల భాగస్వామ్యాన్ని పెంచడమే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ప్రధాన ఉద్దేశమన్నారు.పాఠ శాలలో జరుగుతున్న విద్యా కార్యక్రమాలు,విద్యార్థుల అభ్యసన స్థాయి,హోంవర్క్,హాజరు,విద్యా ప్రమాణాలు,అవసరమైన మౌలిక వసతులపై తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో బహిరంగంగా చర్చించాలని సూచించారు.పాఠశాలలో ప్రతిదీ పరిపూర్ణంగా ఉందని చెప్పు కోవడానికి పీటీఎం నిర్వహించడం లేదని,విద్యా నాణ్యతను మరింత పెంచేందుకు అవసరమైన అంశాలను గుర్తించి పరిష్కరించడమే లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం తీసుకొచ్చిన లీప్ యాప్ ద్వారా విద్యార్థుల విద్యా పురోగతి,పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమాలు ,హోంవర్క్,విద్యా కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని తల్లిదండ్రులు తెలుసుకో వచ్చునన్నారు. ప్రభుత్వ పాఠశాలలను తల్లిదండ్రులతో అనుసంధానించేందుకు సమాచార సాంకేతికతను వినియోగిస్తూ ఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని, తల్లిదండ్రులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించేందుకు మై స్కూల్--మై ప్రైడ్ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు.ప్రభుత్వ అధికారులు పాఠశాలలను దత్తత తీసుకోవడం తనిఖీల కోసం కాదని,విద్యార్థులకు మెంటర్లుగా నిలిచి కెరీర్ గైడెన్స్ అందించడమే లక్ష్యమన్నారు.విద్యార్థులకు ఉన్నతాధికారులు తమ వ్యక్తిగత అనుభవాలను తెలియజేస్తూ,తాము కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉన్నతస్థాయికి ఎదిగామని వివరించడం ద్వారా వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించవచ్చన్నారు.కెరీర్ ఎంపిక,పోటీ పరీక్షలు,ఉన్నత విద్య,వివిధ ప్రభుత్వ ఉద్యోగాలపై విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించాలని సూచించారు.ముఖ్యంగా 13 నుంచి 16 ఏళ్ళ వయస్సులో సోషల్ మీడియా ప్రభావం,తప్పుడు స్నేహాలు,చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.జీవితంలో బాధను తప్పించుకోలేమని,రాబోయే 7--8 సంవత్సరాలు కష్టపడి చదివి,క్రమశిక్షణతో ముందుకు సాగితే జీవితాంతం సుఖంగా ఉండవచ్చు.ఈ కీలక సంవత్సరాలను వృథా చేస్తే భవిష్యత్తులో ఎన్నో సంవత్సరాలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కలెక్టర్ సూచించారు.సోషల్ మీడియా,తప్పుడు ప్రభావాలు,చెడు స్నేహాలు,మాదక ద్రవ్యాలు,మద్యం వంటి అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని హెచ్చరించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనంతోపాటు విద్యా సంక్షేమ పథకాలను తల్లి దండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీసీ అనురాధ సూచించారు .విద్యార్థుల విద్యా పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు తల్లిదండ్రులు లీప్ యాప్‌ను ఉపయోగించుకోవాలని,తమ పిల్లలు ఎక్కడ వెనుకబడి ఉన్నారో గుర్తించి ఇంటి వద్ద కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల స్థలదాత సుధాహర్ రెడ్డి,ఎంపీపీ పూర్ణచంద్రిక రమేష్ లు మాట్లాడుతూ పిల్లలందరూ బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు.పాఠశాలలో విద్యార్థులు క్రమ శిక్షణతో ఉండాలని సూచించారు.తల్లిదండ్రులు ప్రతిరోజు విద్యార్థుల దిన చర్యను గమనిస్తూ విద్యలో వారు ఉన్నతంగా ఫలితాలు సాధించేలా ప్రోత్సహించాలని సూచించారు.అనంతరం పాఠశాలలో తల్లిదండ్రులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సి.మీనా నాగలక్ష్మి,ఎస్ఎంసి చైర్మన్ ఎం.గిరిజా పతి,వైస్ చైర్మన్ స్వర్ణ,ఎంఈఓలు పి.మనోహర్,జి.రామకృష్ణతహసిల్దారు తేజస్విని,ఎంపీడీవో శ్రీధర్,ఎస్.ఐ హరిహర ప్రసాద్,డిప్యూటీ ఎంపీడీఓ విమల కుమారి,ఎంపీపీ పూర్ణ చంద్రిక రమేష్,మాజీ సర్పంచ్ విశ్వనాథ్,పాఠశాల స్థలదాత సుధాహర్ రెడ్డి,సగినాల కేశవ,టిడిపి మండల అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ,బిక్కా మధుకర్ యాదవ్, ఆర్ఎంపీ డాక్టర్ రమేష్,చిన్న రెడ్డిబాషా, పాఠశాల ఉపాధ్యా యులు ,విద్యార్థులు ,తల్లిదండ్రులు,సేవాభావులు,పూర్వపు విద్యార్థులు,పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇప్పుడు మౌనం వహిస్తే.. మరెప్పుడూ ప్రశ్నించలేం

మొదటిపేజీ తరువాయి

అదే తమ ప్రధాన డిమాండ్ అని తెలిపింది. గతంలో తమకు ఆందోళనలు చేసిన నేపథ్యం ఏమీ లేదని.. విద్యార్థుల భవిష్యత్తు కోసమే పోరాటం కొనసాగిస్తున్నామని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వెల్లడించారు. విద్యా వ్యవస్థ నాశనమైనందుకు దేశంలో యువకులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని.. అందుకే కేంద్రాన్ని ప్రశ్నిస్తున్నామన్నారు. కొందరు వ్యక్తులకు భయపడి ప్రశ్నించకపోతే భవిష్యత్తు ఉండదని.. ఇప్పుడు మౌనం కొనసాగు తున్నాయిలిపారు. చర్చల కోసం తాము కేంద్రమంత్రి జేపీనడ్డా నివాసానికి వెళ్లబోమని.. జంతర్‌మంతర్ వద్దే చర్చలు జరగాలని డిమాండ్ చేశారు. కేంద్రంతో చర్చలు తటస్థ వేదికపైనే జరుగుతాయని స్పష్టం చేశారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను మంత్రివర్గం నుంచి తప్పించడమే.. ఈ విషయంలో తీసుకునే కఠిన చర్య అని పేర్కొన్నారు. విద్యార్థులపై దిల్లీ పోలీసుల దమనకాండను ఖండించారు. సీజేపీ నేడు దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చింది. ఈ క్రమంలో దిల్లీలోని జంతర్‌మంతర్ వద్దకు వేల సంఖ్యలో యువకులు చేరుకుంటున్నారు. దీంతో అక్కడ పెద్ద ఎత్తున భద్రతాబలగాలను మోహరించారు.

# డాక్యుమెంట్ రైటర్ల సమ్మెతోనూ రిజిస్ట్రేషన్ సేవలకు అంతరాయం లేదు

## ఉచితంగా డాక్యుమెంట్ తయారీ, డేటా ఎంట్రీ సేవలు

## స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కడప జిల్లా రిజిస్ట్రార్ పి.వి.ఎన్. బాబు

కడప, క్రైమ్ జూలై 24 (ప్రజా సీమ):



డాక్యుమెంట్ రైటర్ల సమ్మె కొనసాగుతున్నప్పటికీ జిల్లాలో రిజిస్ట్రేషన్ సేవలకు ఎలాంటి అంతరాయం లేదని వైఎస్సార్ కడప జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ రిజిస్ట్రార్ పి.వి.ఎన్. బాబు తెలిపారు. ప్రజలకు మరింత పారదర్శకమైన, సులభమైన, వేగవంతమైన సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ డాక్యుమెంట్ రైటర్ల సంఘం జూలై 20 నుంచి సమ్మె చేపట్టగా, సమస్య పరిష్కారానికి జూలై 23న రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ కమిషనర్ సంఘ ప్రతినిధులతో చర్చలు జరిపారని తెలిపారు. సమ్మె విరమణకు సంఘం తొలుత అంగీకరించి సంతకాలు చేసినప్పటికీ, అనంతరం తమ నిర్ణయాన్ని మార్చుకుని సమ్మెను కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనే పబ్లిక్ డేటా ఎంట్రీ మాడ్యూల్ ద్వారా శాఖ సిబ్బంది డాక్యుమెంట్ తయారీ, డేటా ఎంట్రీ తదితర సేవలను అందిస్తున్నారని జిల్లా రిజిస్ట్రార్ తెలిపారు. ఈ సేవల కోసం ఎలాంటి రుసుము వసూలు చేయడం లేదని, పూర్తిగా ఉచితంగా అందిస్తున్నామని స్పష్టం చేశారు. డాక్యుమెంట్ రైటర్ల సమ్మె కారణంగా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సంబంధిత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్భయంగా సందర్శించి రిజిస్ట్రేషన్ సేవలను పొందాలని, ప్రభుత్వం కల్పించిన ఉచిత సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma